ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

బుధవారం 30, జూలై 2025 | 16 పేజీలు





16వ పేజీలో...

## వైద్య ప్రమాణాలలో జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

డ్యూటీ సమయంలో విధులకు సకాలంలో హాజరు కావాలి

ఆగస్టు 1 నుంచి ఆస్పత్రిలో పని చేసే ప్రతి సిబ్బందికి బయోమెట్రిక్ విధానం అమలు

ప్రతి ఫీవర్ కేసును వైద్య సిబ్బంది ఫాలో అప్ చేయాలి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

# పెరిగిన కాంప్లెక్స్ ఎరువుల ధరలు

రెండు బస్తాలకు మించి ఇవ్వని యూరియా


పిఎసిఎస్‌ల వద్ద బారులు తీరుతున్న రైతులు

యూరియా సరఫరా లో కోత పెట్టిన కేంద్రం

సరిపడా యూరియా అందించాలంటున్న రైతులు

ఊపందుకున్న వ్యవసాయ పనులు

యూరియా సరఫరాలో కోత



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

వానాకాలం వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. వారం రోజులపాటు వర్షాలు కురవడంతో భూగర్భ నీటిమట్టం పెరిగింది. చెరువులు నిండాయి. నాగార్జునసాగర్ ఎడమ కాలువ నీరు కూడా విడుదల చేశారు. దీంతో ఆయకట్టు, ఆయకట్టు లేని గ్రామాలలో వ్యవసాయ పనులు ముమ్మరం చేశారు. రైతులంతా పనుల్లో నిమగ్నమయ్యారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వానాకాలం వరి సాగు ప్రణాళికను వ్యవసాయ శాఖ అధికారులు ఖరారు చేశారు. కొందరు రైతులు వెదజల్లే పద్ధతిలో విత్తనాలను చల్లుతున్నారు. మరికొందరు నాట్లు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో యూరియా కొరత రైతులను

2లో..




2లో..

ప్రేమ ఖరీదు..

## రూ.1.40 కోట్లు?

2లో..

పాల్వంచలో ప్రేమ దోపిడి... సినీ ఫక్కీలో మోసం

- ప్రేమ పేరుతో రూ.1.40 కోట్లు మోసం

- సాఫ్ట్‌వేర్ ఉద్యోగినితో డబ్బుల కోసం పెళ్లి నటన



వార్త

27 Jul 2025 - Page 1

### పోలీసులను ఆశ్రయించిన యువతి

వార్తా పత్రికలో వచ్చిన కథనాలు

# రూ.35లక్షలు ఇచ్చేందుకు ..

# శంకర్ సెటిల్మెంట్

- పది రోజుల్లో పది లక్షలు... మిగతా కొన్ని రోజుల్లో...
- మరి గతంలో చేసుకున్న ఒప్పందం సంగతేంటి..?
- ఇప్పుడు కూడా హ్యాండ్ ఇస్తే.. ఎవరిది బాధ్యత.!
- పోలీసుల సమక్షంలోనే ఒప్పందం..?
- ఇకనైనా బాధితురాలికి న్యాయం జరిగేనా..?

కొత్తగూడెం, జూలై 29 – ప్రభాతవార్త:

ప్రేమ పేరుతో వంచించి... అందిన కాడిని దోచుకొని మోసానికి పాల్పడిన శంకరుడి గురించి 'వార్తా' పత్రికలో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి... తనకు జరిగిన అన్యాయాన్ని పత్రికలో ప్రచురించడంతో బాధిత యువతి ధైర్యం తెచ్చుకొని ముందుకొచ్చింది... తనకు జరిగిన అన్యాయం గురించి పోలీసుల ముందు గోడు వెళ్లబుచ్చుకొని న్యాయం కోసం నిలబడింది... తనకు ఎలాగైనా న్యాయం చేయాలని.. తాను ఇచ్చిన డబ్బులు సదరు వ్యక్తి వద్ద నుంచి తిరిగి ఇప్పించాలని వేడుకుంది... దీనికి తోడు 'వార్తా' పత్రికలో వచ్చిన కథనాలు ఆమె వాదనకు, ఆవేదనకు బలాన్ని చేకూర్చినట్లైంది...




16వ పేజీలో...

## ఆటో కార్మికులకు అన్యాయం చేస్తే

# సహించేది లేదు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ఆటో కార్మికులకు అన్యాయం చేస్తే సహించేది లేదని, ఒకరి స్వార్థం కోసం అనేక కార్మికుల పొట్టకొట్టడం ఏ మాత్రం సమంజసం కాదని ప్రజాసంఘాల నాయకులు అన్నారు. మంగళవారం భద్రాచలం ఆటో జేఏసీ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులైన ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాధనపల్లి సతీష్, సీపీఐ(ఎం.ఎల్) మాసల్‌లైన్ నాయకుడు శివప్రశాంత్, మానవ హక్కుల

-ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

-మరుగుదొడ్ల మాటన పండ్ల అమ్మకాలా ..?

-ఆక్రమించినందుకు అధికారులు చోద్యం చూస్తుంటే ..

-ఆక్రమణదారులు మరింత తప్పటడుగులు వేస్తున్నారు..

-సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలి

## పెరిగిన కాంప్లెక్స్ ఎరువుల ధరలు

**(మొదటి పేజీ తరువాయి..)**

వానాకాలం వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. వారం రోజులపాటు వర్షాలు కురవడంతో భూగర్భ నీటిమట్టం పెరిగింది. చెరువులు నిండాయి. నాగార్జునసాగర్ ఎడమ కాలువ నీరు కూడా విడుదల చేశారు. దీంతో ఆయకట్టు, ఆయకట్టు లేని గ్రామాలలో వ్యవసాయ పనులు ముమ్మరం చేశారు. రైతులంతా పనుల్లో నిమగ్నమయ్యారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వానాకాలం వరి సాగు ప్రణాళికను వ్యవసాయ శాఖ అధికారులు ఖరారు చేశారు. కొందరు రైతులు వెదజల్లే పద్ధతిలో విత్తనాలను చల్లుతున్నారు. మరికొందరు నాట్లు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నేపధ్యంలో యూరియా కొరత రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంది. కేంద్ర ప్రభుత్వము రాష్ట్రానికి యూరియా కేటాయింపులో కోత విధించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా యూరియా పంపిణీలో కోత విధించక తప్పడం లేదు. ఒక్కొక్క రైతుకు కేవలము రెండు బస్తాల యూరియా మాత్రమే అందజేస్తున్నారు. ఎన్ని ఎకరాలు ఉన్నప్పటికీ రెండు బస్తాలు మాత్రమే ఇస్తుండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. యూరియా సరఫరాలో రేషన్ విధానాన్ని అనుసరిస్తున్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల నుండి రైతులకు యూరియాను సరఫరా చేస్తున్నారు. సహకార సంఘాల వద్ద రైతులు బారులు తీరి కుంటున్నారు. ఇచ్చిన రెండు బస్తాలైన తీసుకొని వానాకాలం వ్యవసాయ పనులను ముమ్మరం చేసేందుకు సిద్ధమయ్యారు. ఆధార్ కార్డు, భూమి పాసుబుక్ ఆధారంగా యూరియా పంపిణీ చేస్తున్నారు. సరిపడా యూరియా రాష్ట్రానికి కేటాయించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖ వ్రాశారు. ఏ మేరకు అవసరమో లేఖలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వము వానాకాలం సీజనకుగాను రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించింది. ఏప్రిల్ నుండి జూలై వరకు 6.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావలసి ఉండగా ఇప్పటికీ 4.23 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారు. కావలసిన యూరియా కంటే తక్కువగా రావడంతో లోటు ఏర్పడింది. దీంతో రైతులకు తగ్గించి యూరియా బస్తాలను అందజేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఆగస్టులో అత్యధికంగా 3.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు. జులై కోటాలో లోటుగా ఉన్న యూరియా, ఆగస్టు మాసంలో రావలసిన 1.20 లక్షల మెట్రిక్ టన్నులను విడుదల చేస్తే కొంతవరకు యూరియా కొరతను నివారించవచ్చని అధికారులు అంటున్నారు. స్టాక్ ను బట్టి యూరియా పంపిణీ చేస్తున్నారు. 20 ఎకరాలు భూమి ఉన్న రైతులకు కూడా రెండు బస్తాల యూరియా ఇవ్వడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల నుండి ఒక్కొక్క రైతుకు రెండు బస్తాల యూరియాను అందజేస్తున్నారు. యూరియా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే అమ్మాలని అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. కొరత ఉంటే కంట్రోల్ రూమ్ నెంబరు కు ఫోన్ చేయాలని సమస్యను పరిష్కరించుకోవాలని అధికారుల పేర్కొన్నారు. అంతేకాకుండా కాంప్లెక్స్ ఎరువుల ధరలు కూడా ఈ వానాకాలం సీజన్లో పెరిగాయి. 50 రూపాయల నుంచి 150 రూపాయల వరకు కాంప్లెక్స్ ఎరువులు పెరగడంతో రైతులపై భారం పడింది. డి ఏ పి, యూరియా ఇతర కాంప్లెక్స్ ఎరువులు రైతులు ఎక్కువగా వాడుతున్నారు. కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరగడంతో రైతులపై భారం పడుతుంది. ఒకవైపు యూరియా కొరత మరోవైపు కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరగడం రైతులకు భారమైంది.

## ఎమ్మెల్యే డా.తెల్లం వైఖరి అభ్యంతరకరం

**-బంజారాలకు అన్యాయం చేసే విధంగా న్యాయస్థానకు వెళ్లడం విడ్డూరం**
**-అధిష్టానం ఆదేశమా ..? స్వంత నిర్ణయమా?**
**-కాంగ్రెస్ పార్టీ స్పష్టత ఇవ్వాలి**
**-లేదంటే బంజారాల ఆగ్రహానికి గురికాక తప్పదు**
**-మాకు సముచిత స్థానం కల్పించకపోతే స్థానిక సంస్థల్లో మా సత్తా చూపుతాం**
**-సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్‌నాయక్**

**పాల్వంచ, ప్రభాతవార్త :**




భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అభ్యంతరకరమని సేవాలాల్‌సేన రాష్ట్ర అధ్యక్షుడు బాణావత్ హుస్సేన్ నాయక్ అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా పాల్వంచలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో లకావత్ స్వరాజ్‌నాయక్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ ... టీఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొంది కాంగ్రెస్ పార్టీలో చేరిన భద్రాచలం శాసనసభ్యులు డా.తెల్లం వెంకట్రావు అందరికీ సమానంగా చూడాల్సిన బాధ్యత కలిగిన హోదాలో ఉండి అలా నడుచుకోవడం లేదని, ఒక మతాల,కులాల మధ్యన తగువు పెట్టడం దేశద్రోహం, రాజ్యాంగ విరుద్ధమని దుయ్యబట్టారు. తక్షణమే డా.తెల్లం వెంకట్రావు శాసనసభ్యత్వాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లంబాడీల ఓట్లతో బంజారా రాజకీయ, నాయకుల సహాయ సహకారాలతో గెలుపొంది ఒడ్డు దాటాక తెప్ప తగలేసిన చందంగా లంబాడీలకు వ్యతిరేకంగా న్యాయస్థానం వెళ్లడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసి లంబాడిలకు వ్యతిరేకంగా పోరాడి గెలుపొందాలని సవాల్ విసిరారు.రాష్ట్రంలో అన్నదమ్ములుగా ఉన్న తెగల మధ్య చిచ్చుపెట్టి, గొడవలు సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ చూస్తున్నట్లు ఈ ఘటనే సాక్ష్యంగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం గిరిజన జనాభాలో లంబాడీలు 70 శాతం ఉన్నారని, కేవలం 30 శాతం మాత్రమే తెల్లం వెంకట్రావు సామాజిక వర్గం ఉన్నదని, 30 శాతం ఉన్న వారికి ఏమో ఏడుగురు శాసనసభ్యులు, ఒక పార్లమెంట్ సభ్యులు ఉన్నారని, 70 శాతం ఉన్న లంబాడీలకు ఐదుగురు ఎమ్మెల్యేలు ఒక ఎంపీ మాత్రమే ఉన్నారని బోధించారు. లంబాడీలకు మంత్రి పదవి, రాష్ట్ర నామినేట్ పదవుల విషయంలో లంబాడీలకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా చూస్తే నాలుగు లక్షల మంది లంబాడీల జనాభా ఉందని, వారి జనాభా రెండు లక్షలు మాత్రమే ఉందని, అయినా వారికి 4 ఎమ్మెల్యేలు, నాలుగు లక్షల మంది ఉన్న లంబాడీ జనాభా కలిగిన వారికి ఏమో జీరో ఎమ్మెల్యేలు ఉన్నారని, దీనికి కారణం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఓ మంత్రి అడ్డుపడుతున్నారనే అంశం నమ్మదగినదని, మా జనాభా ఉన్న నియోజకవర్గాల్లో లంబాడి వర్గాన్ని రాకుండా అడ్డుపడ్డ ఆ మంత్రికి త్వరలో లంబాడీలు బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ విషయంపై చర్చించడానికి త్వరలో హైదరాబాద్‌లో సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ, అనుబంధ కమిటీల సమావేశం భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు శివ నాయక్,కృష్ణా నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు జర్పల పరమేష్ నాయక్, మంగతూ సేవాలాల్, గణేష్ మహారాజ్,బట్టు హుస్సేన్ నాయక్,సురేష్ నాయక్, కుమార్ నాయక్ నాగేష్ నాయక్, రాందాస్ నాయక్,చందు నాయక్,దేవ్ సింగ్ నాయక్, గుగులోత్ చందర్ నాయక్, లచ్చు నాయక్ ,మూడు రత్నం నాయక్ ,కృష్ణ నాయక్, ఆంగోత్ సురేష్ నాయక్, గణేష్ మహారాజ్, బానోత్ కుమార్ నాయక్, భూక్యా ప్రసాద్, గుగులోత్ రాంబాబు నాయక్, భూక్యా సురేష్ నాయక్,తేజావత్ ప్రేమకుమార్,బానోత్ ప్రతాప్ నాయక్, నూనావత్ రాజా,వంశీ,పాల్గొన్నారు.

## రూ.35 లక్షలు ఇచ్చేందుకు శంకర్ సెటిల్మెంట్

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎట్టకేలకు ఆమెకు న్యాయం జరిగే సూచనలు కనిపిస్తున్నాయి... అయితే పెద్దల సమక్షంలో మొదటి సారి మాట ఇచ్చిన తప్పిన వాడు... ఇప్పుడు రెండో సారి కూడా పెద్ద సమక్షంలోనే సదరు యువతికి మాట ఇచ్చాడు... రూ.35 లక్షలు ఇస్తానని ఒప్పుకు న్నాడు... ఈ విషయాలను చుంచుపల్లి ఎస్సై వెల్లడించారు... ప్రేమపేరుతో మోసానికి పాల్పడిన కొత్తగూడెంలో వ్యాపారం సాగిస్తున్న శంకరుడు... పెద్దల సమక్షంలో బాధిత యువతికి రూ.35 లక్షలు ఇస్తానని ఒప్పుకున్నాడు. అయితే పది రోజుల్లో రూ.10 లక్షలు ఇస్తానని, మిగిలిన డబ్బులను కొన్ని రోజుల్లో ఇచ్చుకుంటానని తాను చెప్పాడు. దీనికి పెద్దలు కూడా అంగీకరించారు. అయితే గతంలో ఇదే తంతు జరిగింది. పెద్దల సమక్షంలో మాట్లాడిస్తే... తాను త్వరలోనే డబ్బులు ఇస్తానని చెప్పి తప్పించుకొని తిరుగుతున్నాడు. దీంతో సదరు యువతి తన డబ్బులు పాయే.. పరువు కూడా పాయే అని మనోవేదనకు గురై మానసికంగా కుమిలిపోతున్న



వార్త

21 Jul 2025 - Page 8

వ్యాపార ముసుగులో అమ్మాయిలకు ప్రేమ వల...

వార్తా పత్రికలో వచ్చిన కథనాలు

తరుణంలో 'వార్త' కథనాలు ఆమెకు మనోధైర్యాన్ని ఇచ్చాయి. అయితే సదరు యువతి పోలీసులను ఆశ్రయించడంతో తాజాగా మరోసారి పెద్దల సమక్షంలో తాను రూ.35 లక్షలు ఇచ్చేందుకు ఒప్పుకున్నట్లు స్వయంగా చుంచుపల్లి ఎస్సై ఈ కేసు గురించి వివరించారు.

**- ఇప్పుడు కూడా హ్యాండ్ ఇస్తే.. ఎవరిది బాధ్యత.!**

గతంలోకూడా ఇలానే తాను మోస పోయానని, తనకు న్యాయం చేయాలని ప్రముఖులు, పెద్దల సమక్షంలో సదరు యువతి న్యాయం చేయాలని కోరితే తాను ఖచ్చితంగా డబ్బులు తిరిగి చెల్లిస్తానని సదరు వ్యక్తి ఒప్పుకొని తప్పించుకొని తిరుగుతున్నాడు. అయితే ఇప్పుడు కూడా అలానే పది రోజుల్లో పది లక్షలు ఇస్తానని, మిగిలిన డబ్బులు కొన్ని రోజుల్లో ఇచ్చేస్తానని ఒప్పుకున్నాడు. అయితే గతంలో చేసినట్లుగానే ఇప్పుడు కూడా హ్యాండిస్తే... సదరు యువతి పరిస్థితి ఏంటి.? దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు..? మరోసారి కూడా ఆ యువతి మోసపోక తప్పదా..? అంటూ పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో చేసినట్లే ఇప్పుడు కూడా చేయదని గ్యారెంటీ ఏముంది... మళ్లీ తప్పించుకొని తిరిగే ఎవరు అతని వద్ద నుంచి డబ్బులు ఇప్పిస్తారంటే బాధితులు అడుగుతున్నారు. దీనిపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని, సదరు యువతికి న్యాయం జరిగేలా చూడాలని, ఈసారైనా సదరు వ్యక్తి తప్పించుకొని తిరగకుండా ఆ యువతికి డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# దుర్మార్గపు కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడండి

**స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ మట్టి కరిపించాలి**
**ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన భయపడేది లేదు**
**విలేకరుల సమావేశంలో లింగాల కమల్ రాజు వెల్లడి**

**చింతకాని ప్రభాతవార్త జూలై 29**



రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ దుర్మార్గ పాలనకు చరమగీతం పాడాలని ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు తెలిపారు మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో చింతకాని ముదిగొండ బోనకల్ మండలాలకు సంబంధించిన ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఖేల్ ఖతం చేయాలని ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలన్నారు అంతే కాకుండా ఎన్నికల సమయం లో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చనీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు కేసీఆర్ పరిపాలనలో పల్లెలన్నీ పరిపూర్ణంగా అభివృద్ధి చెందాయని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో పల్లెల్లో చెత్త పేరుకు పోతున్న గాని పట్టించుకునే నాధుడే లేడన్నారు స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించలేని దుర్మార్గపు దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వ ఉందని బిసి రిజర్వేషన్ పేరుతో కాలయాపన చేస్తుందని ఆయన దుయ్యబట్టారు ఇప్పటికైనా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో సమాధానం చెప్పాలన్నారు కేసీఆర్ పరిపాలనలో ప్రతి పేదవాడికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ,చింతకాని మండలంలో 3264 మంది దళితులందరికీ దళిత బందు అందజేయడం జరిగిందన్నారు కార్యకర్తలు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని రాబోయేది కేసీఆర్ ప్రభుత్వం వస్తుందని ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులకు తగిన మూల్యం చెల్లిద్దామని ఆయన భరోసా కల్పించారు....

**నా ప్రాణం ఉన్నంతవరకు బిఆర్ఎస్ లోనే ఉంటా : పుల్లయ్య**

నా ప్రాణం ఉన్నంతవరకు టిఆర్ఎస్ పార్టీలోనే ఉంటానని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య పేర్కొన్నారు ఇటువలే కాలంలో పెంట్యాల పుల్లయ్య కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నాడని ఆరోపణలు రావడంతో మంగళవారం విలేకరులతో ఆయన ముఖాముఖిగా మాట్లాడారు కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రసక్తి లేదని బిఆర్ఎస్ లోనే కెసిఆర్ నాయకత్వంలో పనిచేస్తానని ఒకవేళ కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో లేకుండా ఉంటే అవసరమైతే టిడిపి పార్టీలో నైన్నా కొనసాగితను తప్ప కాంగ్రెస్ లోకి ఎట్టి పరిస్థితిలో వెళ్లనని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో చింతకాని ముదిగొండ బోనకల్ ఆ పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు ,లక్ష్మారెడ్డి పెంట్యాల పుల్లయ్య నాయకులు గురజాల హనుమంతరావు పొట్ల ప్రసాద్ బొడ్డు వెంకట రాములు వేముల నర్సయ్య,ఆయా గ్రామాల కార్యకర్తలు ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు

# చేతి వృత్తులకు భవిష్యత్తులో విలువ పెరుగుతుంది...

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, జూలై 29 – ప్రభాతవార్త:





భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో "ఫర్నిచర్ ప్రొడక్షన్ అసిస్టెంట్" శిక్షణకు మొదటి బ్యాచ్ ఎంపిక పూర్తయింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువత చేతివృత్తుల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం పాల్వంచలోని ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన "ఫర్నిచర్ ప్రొడక్షన్ అసిస్టెంట్" కోర్సు పై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... "కంప్యూటర్ ప్రోగ్రామ్ చేయగలదు కానీ ఫర్నిచర్ తయారు చేయలేదు. ఈ వృత్తుల్లో స్థిరత, ఆదాయం రెండూ ఉంటాయి" అని పేర్కొన్నారు. ఈ శిక్షణ పూర్తి అయిన అనంతరం నెలకు రూ.15,000 నుండి రూ.30,000 వరకు పారితోషికంతో ఉద్యోగ అవకాశాలు ఉండగా, కొందరికి రూ.1 లక్ష వరకు వేతనాలు అందే అవకాశముందని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని యువత వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఎన్ఎస్‌టీఐ, ఎఫ్ఎఫ్ఎస్‌సీ, హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహించాయి. ఫర్నిచర్ అండ్ ఫిటింగ్స్ స్కిల్ కౌన్సిల్ రీజనల్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ ఆధ్వర్యంలో శిక్షణా అవకాశాల గురించి సమగ్రంగా వివరించారు.

# సింగరేణి సీఎండీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కామేష్

కొత్తగూడెం టౌన్, జూలై 29 – ప్రభాతవార్త:



కొత్తగూడెం సింగరేణి పేదవర్గాల ఆశాజ్యోతి బలరాం నాయక్ అని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. మంగళవారం సింగరేణి సీఅండ్ఎండి బలరాం నాయక్‌కు జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందు గెస్ట్‌హౌస్ లోని ఆయన నివాసానికి వెళ్లి జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, న్యాయవాది మారపాక రమేష్ కుమార్ లు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... అత్యంత పేద గిరిజన కుటుంబం నుండి పుట్టి, ఎన్నో సామాజిక, ఆర్థిక అడ్డంకులను ధైర్యంగా తట్టుకొని, ఐఆర్ఎస్ అధికారిగా భారత పరిపాలనా వ్యవస్థలో అడుగుపెట్టి, ప్రస్తుతం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ యొక్క చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న బలరాం నాయక్ అనిచివేతకు గురైన వర్గాలకు మార్గదర్శకంగా నిలుస్తూ, సమాజంలో న్యాయస్వరూప స్థాపనకు సంకల్పబద్ధంగా పనిచేస్తున్నారని, ఆయన బడుగు, బలహీన, గిరిజన వర్గాల అభ్యున్నతికి చీకటి మధ్య వెలుగుగా మారిన వ్యక్తిత్వమని, ఆయన జీవిత ప్రస్థానం, స్ఫూర్తిదాయకమైన పోరాటం ప్రతీ సామాన్య యువకుడికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# విత్తనోత్పత్తి కేంద్రంగా కొత్తగూడెం సంఘాన్ని ఎంపిక చేయాలి

## - సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు

కొత్తగూడెం టౌన్, జూలై 29 – ప్రభాతవార్త:



విత్తనోత్పత్తి కేంద్రంగా కొత్తగూడెం సంఘంను ఎంపిక చేయాలని కొత్తగూడెం సొసైటి చైర్మన్ మండె వీరహన్మంతరావు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం హౌసింగ్ బోర్డు వద్ద ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొత్తగూడేం కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశము ఆయన మాట్లడతూ... ప్రభుత్వం కొత్తగూడెం సంఘంను విత్తనోత్పత్తి కేంద్రంగా ఎంపిక చేయాలని కోరుతూ కార్యవర్గ సభ్యులు తీర్మానం చేయటం జరిగినది అని, తద్వార మన ప్రాంతంలోని రైతులకు అవసరమైన విత్తనాలు వరి, జిలుగు మొదలగు విత్తనాలు పండించి ప్రభుత్వం కోనుగోలు చేసి రైతులకు సబ్సిడి పై విత్తనాలు సరఫరా చేసే విత్తనోత్పత్తి కేంద్రం గా కొత్తగుడెం సంఘంను ఎంపిక చేయాలని కొరినారు. సంఘంలో రుణం తీసుకొని వడ్డీ చెల్లించని రైతులు వడ్డిలు చెల్లించాలని కోరారు. తద్వార రైతులపై ఆర్థిక బారం పడకుండా పావల వడ్డిలో ఉంటారని, లేని ఎడల అపరాద వడ్డితో చెల్లించాల్సిన పరిస్థితి వస్తూందని తెలియజేసారు. కొత్తగూడెం సంఘం ఎఫ్‌పీవోగా ఎన్నిక చేసినందుకు గాను ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేస్తూ, త్వరలోనే ప్రతి రైతు వద్ద నుండి రూ. 2,000 ల చోప్పున సెకరించటం జరుగుతుందని తెలియజేసారు. ఈ కార్యవర్గ సమావేశంలో సంఘం లో అప్పు తీసుకోని ఇటివల మరణించిన వజ్జా అబ్బులు నామిని అయిన వజ్జా చుక్కమ్మ కు రూ 50,000/ ఇన్సూరెన్స్ చెక్ ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో సొసైటి ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్నాదరావు, సొసైటి డైరెక్టర్లు గుగులోతు చందర్, తీట్ల విజయకుమారి, కర్నాటకపు రాంచందర్ రావు, గుగులోతు విజయ, కంటెం సత్యనారాయణ, సెక్రటరి పండ్ల సారయ్య పాల్గోన్నారు.

# సింగరేణిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

## - కాంట్రాక్ట్ కార్మికులకు, కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సేవలు అందించాలి

## - ఏబీకేఎంఎస్ కార్యదర్శి మాధవ్ నాయక్

కొత్తగూడెం, జూలై 29 – ప్రభాతవార్త:



సింగరేణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఏర్పాటు చేసి కాంట్రాక్టు కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సేవలు అందించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ కార్యదర్శి, వేజ్‌బోర్డు సభ్యుడు పి.మాధవ్ నాయక్ అన్నారు. కార్పొరేట్ ఏరియాలోని సెంట్రల్ వర్క్‌షాప్ వద్ద మంగళవారం గేట్ మీటింగ్ నిర్వహించబడింది. ఈ సమావేశానికి పిట్ సెక్రటరీ భూపతిరాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథులుగా మాధవ నాయక్‌తో పాటు టీఎస్ పవన్ కుమార్ (చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యుడు), రాంసింగ్ (యూనియన్ ఉపాధ్యక్షుడు), లట్టి జగన్మోహన్ (బీఎంఎస్ జెష్ఠ నాయకుడు) పాల్గొని ప్రసంగించారు. అనంతరం పి. మాధవ నాయక్ మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో కార్మికులకు మరియు వారి కుటుంబ సభ్యులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలంటే, ప్రత్యేక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అత్యవసరం. కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ వంటి విభాగాల్లో నిపుణులను నియమించి, సత్వరంగా అత్యుత్తమ వైద్యం అందుబాటులోకి తీసుకురావాలి, అని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం కార్మికుల వైద్య అవసరాల నిమిత్తం కార్పొరేట్ ఆసుపత్రులకు పంపించేందుకు కంపెనీ దాదాపు ..150 కోట్లు ఖర్చు చేస్తోందని ఆయన వెల్లడించారు. ఈ మొత్తాన్ని ఒకసారి పెట్టుబడి రూపంలో ఖర్చు చేసి స్వంత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తే, సంస్థకు దీర్ఘకాలికంగా ఆర్థికంగా లాభదాయకమైపోతుందన్నారు. అలాగే, ఈ హాస్పిటల్ ద్వారా సంస్థ కార్మికులకు మాత్రమే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు కూడా నాణ్యమైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటే అది ఒక విధంగా సంస్థకు ఆదాయ వనరుగా కూడా మారుతుందన్నారు. బీఎంఎస్ నాయకులు జీ. వెంకటరెడ్డి, ఒట్ల గణేష్, ఎం. శ్రీనివాస్, ఇనుపనూరి నాగేశ్వరరావు, సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చందర్, యూనియన్ నాయకులు రాజమోళి, వీరకుమార్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# సత్తుపల్లిలో గుబాళిస్తున్న గంజాయి...

## - పోలీసుల అదుపులో ఇద్దరు వ్యక్తులు...

## - వారి నుంచి 285 గ్రాముల గంజాయి, మోటార్ సైకిల్, సెల్ఫోను స్వాధీనం..

సత్తుపల్లి జులై 29 ప్రభాతవార్త :



సత్తుపల్లి పట్టణంతోపాటు మండలంలోని మారుమూల ప్రాంతాల్లో గంజాయి గుబాళీ స్తుంది. పట్టణంలో ఇంజనీరింగ్ కాలేజీలు డిగ్రీ కళాశాలలో అధికంగా ఉండటంతో ఈ గంజాయి వ్యసనాలకు విద్యార్థులు సైతం బానిసై వారి జీవితాలను వృధా చేసు ఉంటున్నారని విమర్శలు లేకపోలేదు. దాదాపు ఆరు నెలల క్రితం గంజాయి విక్రయిస్తున్న 11 మంది నీ అదుపులో తీసుకొని విచారించగా వీరి ద్వారా మరో 80 మంది గంజాయి తాగుతున్నట్టుగా చెప్పటంతో ఆనాడు 11 మంది మీద కేసులు నమోదు చేసి మిగతా 80 మందిని కౌన్సిలింగ్ ఇచ్చి పోలీసులు వదిలివేసిన సంఘటన ఆనాడు జిల్లా వ్యాప్తంగా సంచలనం కలిగింది. కల్లూరుఏసీపి ఏ రఘు పర్యవేక్షణలో ఈ గంజాయి మహమ్మారిని ఈ ప్రాంతంలో లే కుండా కూ క టి వేళ్ళతో తొలగించాలని నూతనంగా విధుల్లో జాయిన్ అయినా సీఐ తుమ్మలపల్లి శ్రీహరి కంకణం కట్టుకున్నారు. ఈయన వీధుల్లో జాయిన్ మూడు విడతల పెట్రోలింగ్లో ఈ గంజాయి తో పట్టుబడ్డ వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేయటం జరిగింది. ఏసీపీ రఘు ఆదేశాలు మేరకు, సీఐ తుమ్మలపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో ఎస్సై పి ప్రదీప్ తన సిబ్బందితో మంగళవారం పెట్రోలింగ్ చేస్తుండగా కాకర్లపల్లి రోడ్డు అయ్యగారుపేట సత్తమ్మ గుడి వద్ద ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్ పై వెళ్తూపోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకొని విచారించగా వారి వద్ద నుంచి 285 గ్రాములు గంజాయి సెల్ ఫోను మోటార్ సైకిల్ గొట్టం ను స్వాధీనం చేసుకున్నారు. సీఐ తుమ్మలపల్లి శ్రీహరి మంగళవారంపత్రికలకు తెలిపిన వివరాలు ప్రకారం సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన షేక్ మస్తాన్, బేతపల్లి గ్రామానికి చెందిన పాండ్ల చెన్నారావులు కలిసి మోటార్ సైకిల్ పై ఒరిస్సా రాష్ట్రంలోని ఓ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తి దగ్గర గంజాయి కేజీ 6000 రూపాయలు చొప్పున కొనుగోలు చేసుకుని వచ్చి వీరు గంజాయి తాగుతూ ఉన్నారు. షేక్ మస్తాన్ పాండ్ల చెన్నారావులపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు సిఐ తెలిపారు.

# హెచ్ టి సర్వీసుల మంజూరుకు సింగిల్ విండో వ్యవస్థ

## - కొత్తగూడెం ఎస్ఈ మహేందర్

కొత్తగూడెం, జూలై 29 – ప్రభాతవార్త:

వినియోగదారుల హెచ్.టి. 11కేవీ, 33 కేవీ, ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరు వేగవంతం చేయడానికి సింగిల్ విండో వ్యవస్థ ఎంతగానో దోహదపడుతుందని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహేందర్ స్పష్టం చేశారు. హెచ్ టి. 11 కేవీ, 33 కేవీ, ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరుకు మరింత సరళీకృతం చేయడానికి హెచ్‌టి మానిటర్ సెల్ ను సర్కిల్ ఆఫీస్, కార్పొరేట్ ఆఫీస్ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా 11 కేవీ వోల్టేజి దరఖాస్తులను సర్కిల్ ఆఫీస్ ఏ.డి.ఈ కమర్షియల్ అధికారి మానిటర్ చేస్తారని, అలాగే 33కేవీ వోల్టేజి, ఆపై వోల్టేజి దరఖాస్తులను ఏ.డి.ఈ కమర్షియల్ కార్పొరేట్ ఆఫీస్ అధికారి మానిటర్ చేస్తారన్నారు. ఈ సింగిల్ విండో కొత్త విధానం వలన మొదట వినియోగదారులు టీజీఎన్‌పీడీసీఎల్ పోర్టల్‌లో అవసరమైన పత్రాలతో హెచ్‌టీ దరఖాస్తులు(టీజీ ఐపాస్ లో నమోదు కానటువంటివి) నమోదు చేసుకున్న తర్వాత కొత్త అప్లికేషన్ నంబర్ (యూఐడీ) ఉత్పన్నమవుతుందని అన్నారు. అలా వచ్చిన కొత్త దరఖాస్తులు టీజీఎన్‌పీడీసీఎల్ యొక్క సంబంధిత సర్కిల్‌లలో డాష్ బోర్డులో కనిపిస్తుంది. ప్రతిరోజూ తిదీని/కమర్షియల్ అధికారులు డాష్ బోర్డుని మానిటర్ చేస్తూ ఉంటారు. దరఖాస్తు నమోదు చేసుకున్న తర్వాత 11 కేవీ, 33 కేవీ ఆ పై వోల్టేజి దరఖాస్తులు సంబంధిత అధికారులకు ఎస్టిమేట్ల కొరకు పంపించబడుతుందని, ఏడీఈ/కమర్షియల్ సర్కిల్ ఆఫీస్ ఫీల్డ్ స్టాఫ్ ఫీజిబిలిటీ కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కోసం లొకేషన్‌ను సందర్శిస్తారు. 33 కేవీ, ఆ పై వోల్టేజి ఎస్టిమేట్లను కార్పొరేట్ ఆఫీస్ అధికారులు అనుమతులు ఇస్తారు.

# సారపాకలో రాధిక టెక్స్ ప్రారంభించిన మాజీ సర్పంచ్ చందునాయక్

సారపాక ,జూలై 30, ప్రభాతవార్త:



సారపాక సెంటర్లోని రాధిక టెక్స్ బట్టల షోరూంను సారపాక మాజీ సర్పంచ్ ధరావత్ చందు నాయక్ ముఖ్యఅతిథిగా హాజ రై, ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సారపాక గ్రామం స్థాయి దాటి పట్టణ తరహాలో మంచి మంచి వ్యాపార సముదాయాలు ఏర్పడటం చా ఆనందంగా ఉందన్నారు. రెండవ బ్రాంచిని విస్తరించి సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకొని వారికి అందుబాటు ధరలో వస్త్రాలను ఉంచడం అభినందనీయమని అన్నారు. రాబోయే రోజుల్లో సారపాక గ్రామ ప్రజలకు తగ్గట్టుగా అన్ని రకాల వనరుల ఇక్కడ ఏర్పాటు అవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాజమా వెంకటరమణ, రాధికతో పాటు గ్రామ పెద్దలు గాదె శ్రీనివాసరెడ్డి, ప్రగతి బుక్ స్టాల్ రెడ్డి, గాదె రామిరెడ్డి, కష్టమర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన సదస్సు

బూర్గంపహాడ్, జూలై 30, ప్రభాత వార్త:



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎన్డీఆర్ఎఫ్ బృందం అధ్యక్షతన మంగళవారం కళాశాల, పాఠశా విద్యార్థులకు కమ్యూనిటీ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గోదావరి వరదల పట్ల మనల్ని, మనం రక్షించుకోవడం, అదే విధంగా సందర్భం బట్టి మరొకరిని కూడా కాపాడటంపై అవగాహన కల్పించారు. అనుకోకుండ పడిపోయిన వ్యక్తికి సిపిఆర్ చేసి బ్రతికించే విధానం, అగ్ని ప్రమాదం గ్యాస్ లీక్ వంటి తదితర అగ్ని ప్రమాదాల ద్వారా మనల్ని మనం కాపాడుకోవడం అనే విషయాలను తెలిపారు. గతంలో ఎన్ఎన్డీఆర్ఎఫ్ బృందం వారి అనుభవాలను పలు ప్రదర రూపంలో విద్యార్థులకు చేసి చూపించారు. దేశంలో జరిగిన ప్రమాదాలపై విద్యార్థులకు వివరించి, పలు ప్రధాన అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించా ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కేతర్కెవి ప్రసాద్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జములారెడ్డి, ఎస్ఐ మేడ ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి యెదు సింహరాజు, కళాశాల ప్రిన్సిపాల్ చిన్నా, పంచాయితీ కార్యదర్శి బర్ల ప్రభాకర్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ సాయి కిరణ్, ఎన్ఎస్ఎస్ పివో జి శ్రీనివాసరావు, ఆరులు నరసింహారావు, వీరాజు, ఎన్డీఆర్ఎఫ్ అధికారులు, కళాశాల, పాఠశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీలను నిలుపుదల చేయాలి

## -సీపీయం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

విపరీతమైన ఇసుక లారీలు వెళ్లడం వలన భద్రాచలం - వెంకటాపురం రహదారి శిథిలావస్థకు చేరి ప్రయాణికులు, వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే అధికారులు ఇసుక లారీలను నిలుపుదల చేయాలని డిమాండ్ పార్టీ సీపీయం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. మంగళవారం తూరుబాక గ్రామ సమీపంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ ... శిథిలావస్థకు చేరిన ప్రధాన రహదారిని నిర్మించాలని, తూరుబాక సమీపంలో నిర్మిస్తున్న కల్వర్టు, అప్రోచ్ రోడ్డు పనులు నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇసుక లారీల వలన అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎమర్జెన్సీ సేవలు అందిస్తున్న 108 వాహనం కూడా ట్రాఫిక్ అంతరాయంలో ఇరుక్కుపోయి రోగులు ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, బొల్లి సత్యనారాయణ, కొమురం చంటి, తదితర నాయకులు పాల్గొన్నారు.



# పాఠశాల సముదాయపు సమావేశం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



2025 -26 విద్యా సంవత్సరంలో మొదటి పాఠశాల సమావేశం పర్ణశాల జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగింది. పర్ణశాల, నర్సాపురం, దుమ్ముగూడెం పరిధిలోని సుమారు 175 మంది ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో ఏ.నాగరాజశేఖర్, ఎంఈవో సున్నం సమ్మయ్యలు పాల్గొని విద్యార్థులకు అందించే విద్య తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. పాఠశాలలో గ్రంథాలయం వినియోగం, విద్యార్థుల్లో రీడింగ్ యాక్టివిటీస్‌ను అభివృద్ధి చేయడం, బాగా వెనుక పడిన విద్యార్థులకు ఏ విధంగా బోధన పాఠ్యాంశాలు నేర్పించాలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు ఏ.వీ.రామారావు, బెక్కంటి శ్రీనివాసరావు, పర్ణశాల పాఠశాల ఇంచార్జ్ ఏ.జే.ప్రభాకర్, రిసోర్స్ పర్సన్ వేముల శ్రీను, ఎస్.రత్నాకర్, బీ.శ్రీనివాస్, కృష్ణార్జున్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపురం పాఠశాలలో వసతి గృహానికి శంకుస్థాపన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి -ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మించే వసతి గృహ సముదాయానికి మంగళవారం శంకుస్థాపన జరిగింది. కేంద్ర ప్రభుత్వం ధాత్రి అబ్బా జన్‌జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈడబ్ల్యూఐడీసీ ద్వారా రూ.3.5కోట్లతో నిర్మించే వసతి గృహానికి కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి ధర్మేందర్‌ప్రధాన్ వర్చువల్ పద్ధతిలో శంకుస్థాపన చేశారు. పాఠశాలలో చదివే దూరపు విద్యార్థుల వసతి సౌకర్యం కోసం ఈ గృహాన్ని నిర్మించనున్నారు. ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా నిర్మించనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీచైర్మన్ పూజారి రత్నకుమారి, డీఈ నాగేశ్వరరాచారి, ఏఈ దుర్గా శ్రీనివాస్, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కూపన్‌లు అందించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ప్రభుత్వం గొప్పలుగా చెప్పుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇసుక కొరత వలన లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల కన్వీనర్, కో.కన్వీనర్‌లు కణితి రాముడు, ఎం.డీ.జానిపాషాలు మంగళవారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. సకాలంలో ఇసుక కూపన్‌లు ఇవ్వకపోవడం వలన రెవెన్యూ శాఖ అలసత్వం వలన ఇసుక కొరత ఏర్పడి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులు ఆలస్యం అవుతున్నాయని, లబ్ధిదారులకు సకాలంలో ఇసుక కూపన్‌లు అందించాలని వారు డిమాండ్ చేశారు.

# వాహనాల విస్తృత తనిఖీ

బూర్గంపహాడ్ ,జూలై 30, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని ముసలమడుగు క్రాస్ రోడ్ నందు మంగళవారం వాహనాలను ఎస్ఐ మేడ ప్రసాద్, తన సిబ్బందితో కలిసి విస్తృతంగా తనిఖీ చేశారు. మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన ధృవీకరణ పత్రాలను కలిగి ఉండాలన్నారు.




# న్యాయమూర్తుల అసోయేషన్ ఈసీ మెంబర్‌గా శివనాయక్

భద్రాచలం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తుల అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా భద్రాచలం జ్యుడిషియల్ కోర్టు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వి.శివనాయక్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లోని సిటీ సివిల్ కోర్టులో ఛీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ ఎస్.శశిధర్‌రెడ్డి నిర్వహించిన 2025 -26 సంవత్సరం ఎన్నిక పోటీలు పాల్గొని విజయవంతం సాధించారు. ఈ సందర్భంగా ఎక్స్‌క్యూటివ్ మెంబర్‌గా ఎన్నికైన జడ్జీని పలువురు అభినందించారు.

# అడాప్షన్ చైల్డ్ సెంటర్‌ను సందర్శించిన న్యాయమూర్తి

భద్రాచలం, ప్రభాతవార్త ::

కరా సెంటర్ (శిశు గృహ) భద్రాచలం నందు గల స్పెషల్ ఎడాప్షన్ ఏజెన్సీ చైల్డ్ సెంటర్ భద్రాచలంను భద్రాచలం ఇంచార్జ్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి బి. భవాని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ... ఇలాంటి సెంటర్లను ఏర్పాటు చేసినందుకు, ఈ పాలు తాగే చిన్న పిల్లలకు ఎంతో అదృష్టమని కొనియాడారు. ఈ సందర్భంగా కారా సెంటర్ నందు ఉన్న ఒక బాబుకి పుట్టినరోజు సందర్భంగా జడ్జి కేక్ కట్ చేయిస్తూ ఆ బాలునికి విద్యాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో కారా సెంటర్ మేనేజర్ చిట్టిబాబు, సిడిపిఒస్, అంగన్వాడి సభ్యులు, సీనియర్ లాయర్ పేరాల నాగరాజు పాల్గొన్నారు.



# ముమ్మరంగా వాహన తనిఖీలు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



మావోయిస్టు అమరవీరుల వారోత్సవాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో ఎస్సై శ్యామ్‌ప్రసాద్ మంగళవారం వాహన తనిఖీలను విస్తృతంగా నిర్వహించారు. మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో ఎటువంటి అసాంఘిక చర్యలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పలు చోట్ల తనిఖీలు చేపట్టారు. తనిఖీలలో భాగంగా వాహనదారుల వద్ద ఉన్న ధృవపత్రాలను పరిశీలించారు. అదేవిధంగా వాహనాలలో తరలించే లగేజీ బ్యాగ్ లను క్షుణ్ణంగ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భద్రాచలం డిపో పరిధిలోని అన్ని రూట్లకు సంబంధించి తమ సలహాలు, సూచనలు సమస్యలను తెలియజేయడానికి నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమం తలపెట్టినట్లు డీఎం తిరుపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ప్రయాణికులు, ప్రజలు తమ సలహాలు, సూచనలు, సమస్యలు తెలియజేయాలని కోరారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ సీఎండీని ఆదర్శంగా తీసుకోవాలి

కొత్తగూడెం టౌన్, జూలై 29 – ప్రభాతవార్త:




పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ ఒక్కరూ సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్‌ను ఆదర్శంగా తీసుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ అన్నారు. మంగళవారం సీఎండీ జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీలో మొక్కలు నాటి పంపిణీ చేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న జిల్లాలో అంతే స్థాయిలో కాలుష్యం తిరుగుతుండడం, వాహన కాలుష్యం వల్ల పర్యావరణానికి ఏ విధంగా హాని జరుగుతుందో ప్రతి ఒక్కరు అనుభవిస్తున్నారని, కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని, రానున్న తరాలకి మనం ఇచ్చే గొప్ప బహుమానం అదేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కార్యదర్శి, ఎస్‌ఈ, సింగరేణి లైజన్ ఆఫీసర్ కలవల చంద్రశేఖర్, పర్యావరణ ప్రేమికులు మొక్కల రాజశేఖర్, గ్రామస్తులు యోగా గురువులు పిచ్చయ్య, జగన్మోహన్ బండారి, నరేష్, రిషి, బీసీ సంఘం నాయకులు సీతారాం తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# విద్యాలయాల వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయాలి...

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 29 – ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం మొదలుకొని వివిధ మండలాలలో విద్యాలయాల వద్ద బస్సు స్టాప్ ఏర్పాటు చేయాలని, విద్యాలయాల సమయానుగుణంగా విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని, బడి బస్సులను తిరిగి ప్రారంభించాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్సు డిపో మేనేజర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జే గణేష్ మాట్లాడుతూ .... కొత్తగూడెం పట్టణంలో ప్రభుత్వ ఐటిఐ, పాలిటెక్నిక్, రామచంద్ర డిగ్రీ, పీజీ కళాశాలలు, అదేవిధంగా పలు ప్రైవేటు విద్యాసంస్థలు అనేకం ఉన్నాయి. ఇంటి వద్ద పరిస్థితుల రీత్యా పేద విద్యార్థులు రవాణా సౌకర్యం పెరగడంతో ఎక్కువ మంది విద్యార్థులు గ్రామాలనుండి విద్యాసంస్థలకు హాజరవుతున్నారు. పట్టణంలోని రామచంద్ర డిగ్రీ కళాశాల పట్టణ చివరలో ఉన్నందున పలు సంక్షేమ హాస్టల్స్ కొత్తగూడెం పట్టణ ఇటు చివరన ఉన్నందువల్ల హాస్టల్ విద్యార్థులు కూడా బస్సు సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు. ఇదేవిధంగా పలు మండల కేంద్రాలలో కూడా డిగ్రీ, ఇంటర్ కళాశాలలు గ్రామాల చివర ఉన్నాయి. కేవలం బస్టాప్ ల వద్ద మాత్రమే బస్సు ను ఆపటం వలన విద్యార్థులు ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారు. గతంలో నడిపిన బడి బస్సు తిరిగి ప్రారంభించాలని, విద్యాసంస్థల సమయానుకూలంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి. భార్గవ్ కె.నిఖిల్, వి.నవదీష్. సన్నీ. యశ్వంత్ వి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా సీఎండీ జన్మదిన వేడుకలు

**- హెడ్డాఫీస్ ప్రాంగణంలో అన్నదానం**

కొత్తగూడెం టౌన్, జూలై 29 – ప్రభాతవార్త:




సింగరేణి సంస్థ సీఎండీ బలరాం జన్మదిన సందర్భంగా హెడ్ ఆఫీస్ ప్రాంగణంలో అన్న ప్రసాదములు, కేక్ కటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా, సింగరేణి కాలరీస్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చేతుల మీదుగా కేక్ కటింగ్ అన్నదానం చేయడం జరిగినది. ఎస్సీ, ఎస్టీ బాలికలు దాదాపు 300 మందికి అన్నదానం చేయడం జరిగినది. అదే విధంగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు, బీదలకు అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు, జీఎం ఈఅండ్ఎం తిరుమల రావు, ఎస్టి సింగరేణి గిరిజన గిరిజన ఎంప్లాయిస్ అసోసియేషన్ అంగోతు భాస్కర్ రావు, జిమ్మిడి మల్లేష్, బందెల విజేందర్, పొన్నగంటి అంకుసు, మధుసూదన్ రావు, మైల రాజేశ్వరరావు, ఊట్ల గణేష్, మనీస్ విక్టర్. మొగిలి పాక రవి కుమార్.. చెరుపల్లి నాగరాజు. ఉర్సు శివదర్శనం, బీసీ నాయకులు సుమన్ . సింగరేణి సేవా సమితి నుంచి మునిలా పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా

- వైభవంగా ముగిసిన జిల్లా మహాసభలు
- సభల్లో పలు తీర్మాణాలు ఆమోదం
- ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలుపుకోవాలి
- స్థానిక ఎన్నికల్లో బఖ్యంగా ముందుకు సాగుదాం
- బలమైన కేంద్రాల్లో సత్తాచాటుదాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా

కొత్తగూడెం టౌన్, జూలై 29 – ప్రభాతవార్త:




ప్రజా సమస్యల పరిష్కారమే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ప్రధాన ఎజెండా అని, ఆ సమస్యల పరిష్కారం కోసం ఎందాకైనా, ఎవ్వరితోనైనా పోరాటం చేసేందుకు సిద్ధం అని ఆ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా తెలిపారు. మంగళవారం శేషగిరిభవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంగా ఈ నెల 26,27 తేదీల్లో సిపిఐ జిల్లా 3వ మహాసభలు అత్యంత ఘనంగా జరిగాయని, ఆ మహాసభల్లో 30 మందితో జిల్లా కార్యవర్గాన్ని, 79 మందితో కౌన్సిల్ ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. మహాసభల కంటే ముందే 22 రెవెన్యూ మండలాలు, 3 మున్సిపాలిటీలు, 1 నగరపాలక సంస్థ పరిధిలో 713 గ్రామశాఖల మహాసభలు జరిపామని, జిల్లా వ్యాప్తంగా సిపిఐలో 13474 మంది శాశ్వత ప్రాథమిక సభ్యత్వం కలిగిన వారు ఉన్నట్లు జాతీయ నాయకత్వ సూచనల మేరకు కమిటీలో 10 శాతం యువతకు, మరో 10 శాతం మహిళలకు ప్రాధాన్యత కల్పించామని, మహాసభ వేదికగా 49 తీర్మాణాలు ఆమోదం పొందాయన్నారు. ఇందులో ప్రధానంగా సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నదీ జలాలు జిల్లాలోని ప్రతీ ఎకరాకు అందించాలని, కొత్తగూడెం, ఇల్లెందుల్లో ఓపెన్ కాస్టు బొగ్గు గనులను తక్షణమే ప్రారంభించాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో కళాక్షేత్రాలు నిర్మించాలని, నూతన విద్యావిధానాన్ని ఉపసంహరించు కోవాలని, విద్యారంగానికి కేంద్ర బడ్జెట్లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలని, విద్యాహక్కు చట్టాన్ని అమలు చేస్తూ బకాయిలు విడుదల చేయాలని, ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయితీలను తిరిగి తెలంగాణలోని భద్రాచలంలో కలపాలని, పేదల సాగులో ఉన్న మిగులు పోడు భూములకు పట్టాలివ్వాలని, జాతీయ ఉపాధిహామీ పథకంలో 200 పనిదినాలు, రోజుకు రూ.600 చెల్లించాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, జర్నలిస్టులు, అడ్వకేట్లకు నామినల్ ధరకే ఇండ్ల స్థలాలు అందించి ప్రభుత్వం ద్వారా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, స్వామినాథన్ కమీషన్ మేరకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, మహిళలకు విద్యా, వైద్య రంగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పించాలని, మహిళ రక్షణ చట్టాలు, సంక్షేమ చట్టాలు అమలు చేయాలని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, తెలంగాణ ఉద్యమ కారులకు 200 గజాల ఇల్లు, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరీ చేయాలని, అశ్వారావుపేట కేంద్రంగా రెవెన్యూ డివిజన్, ఆర్టీసి డిపో, హార్టీకల్చర్ యూనివర్సిటీ, పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటు చేయాలని, పాల్వంచ కేంద్రంగా ఎరువుల కర్మాగారం, కేటిపిఎస్లో 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని, భద్రాచలం గోదావరి కరకట్ట నిర్మాణాన్ని త్వరిత గతిన పూర్తి చేసి వరద ముంపు నుండి గ్రామీణ ప్రాంతాలకు రక్షణ కల్పించాలనే తీర్మానాలతో పాటు పలు తీర్మాణాలు ఆమోదం పొందాయన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నూతన నాయకత్వం ముందుకు సాగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలుపుకోవాలని, హామీల అమలు కాకుంటే ప్రశ్నించేందుకు, వాటి సాధనకు వెనుకడుగు వేసేది లేదన్నారు. జిల్లాలో సిపిఐ బలమైన నిర్మాణాన్ని కలిగిఉందని, సభ్యత్వం కలిగి వారే కాకుండా ర్యాలీలు, సభల్లో 40 నుండి 50వేల మంది పాల్గొంటున్నారని చెప్పారు. సిపిఐ వందేళ్ల ఉత్సవాల్లో భాగంగా ఎర్రజెండా రెపరెపలాడాలని, క్రిందిస్థాయి నుండి పార్టీ సంస్థగత నిర్మాణం మరింత బలంగా మారాలాని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, అసెంబ్లీ ఎన్నికల ఒప్పందంలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఐఖ్యంగా పనిచేద్దామని, బలమైన స్థానాల్లో గతంలో మాదిరిగానే మన సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్కె సలీం, మున్నా లక్ష్మీ కుమారి, సరెడ్డి పుల్లారెడ్డి, చంద్రగిరి శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, భూక్య దస్రు, వీసంశెట్టి పూర్ణ చంద్రరావు, వాసిరెడ్డి మురళీ, కంచర్ల జమలయ్య, అడుసుమిల్లి సాయిబాబు, మువ్వా వెంకటేశ్వరరావు, కందుల భాస్కర్, బి వీరస్వామి, ఉప్పుశెట్టి రాహూల్, ఎస్ కే ఫహీమ్, అడ్డగర్ల తాతాజీతోపాటు కౌన్సిల్ సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సాబీర్‌పాషాకు ఘన సన్మానం

కొత్తగూడెం టౌన్, జూలై 29 – ప్రభాతవార్త:

రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి కార్యాలయంలో మంగళవారం ముస్లిం మైనారిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని పదవులు పొందాలని సుఖశాంతులతో శాంతి శ్రేయస్సుతో ఆయురారోగ్యాలతో ముందుకు సాగాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో ఇక్బాల్ ఖురేషి,ఎండి అమీర్ ఖాద్రి, అబ్దుల్ రబ్, ఎండి ఖమర్, వెంకయ్య,ఆబిద్ హుస్సేన్, రంజాన్ అలీ, సలీం,ఎల్‌పసి సిరాజ్, జావిద్, బాబు జాని ఖాన్, ఉర్దూగర్ షరీఫ్, ప్రెస్ జమీల్, శ్రీనివాస్ రెడ్డి, ఎండి మోలానా, రుక్ముద్దీన్, కాశి విశ్వనాథం, 22 వార్డు ఎండి యాకూబ్,22 వార్డు ఇర్ఫాన్, శమ్ముద్దీన్,మోహిన్స్, జమాల్, యాకోబ్ ఖాద్రి,హమీద్, జహీర్, ముస్లిం ముఖ్య నాయకులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



## గండూరి చినలాలయ్యకు ఆర్థిక సాయం

**లక్ష్మీదేవిపల్లి, జూలై 29 – ప్రభాతవార్త:**

లక్ష్మీదేవిపల్లి మండలం బంగారుచెలక గ్రామపంచాయతీ పాత బంగారుచెలక చెందిన సిపిఐ సీనియర్ కార్యకర్త కామ్రేడ్ గండూరి చినలాలయ్య భార్య గండూరి లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో తోటి సిపిఐ బంగారుచెలక ఉమ్మడి శాఖ తరపున రూ. 6000 నగదును మంగళవారం చినలాలయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు దారా శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ కంఠం సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు జోగా రామయ్య, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు పారిపర్తి రాజు, సిపిఐ నాయకులు పసుపులేటి జానయ్య, కొలుకుల రమేష్, మేడిపల్లి అశోక్ తదితరులు పాల్గొనడం జరిగినది.



## అయ్యన్నపాలెంలో అందరికీ డెంగ్యూనే..!

- మళ్ళీ విజృంభిస్తున్న డెంగ్యూ
- భయభ్రాంతులకు గురవుతున్న కుటుంబాలు....
- ఖమ్మంలో చికిత్స పొందుతున్న పలువురు డెంగ్యూబాధితులు
- ప్రభుత్వ ఆసుపత్రికి కూత వేటు దూరంలోనే ఘటన...
- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు...

**చండ్రుగొండ ప్రభాతవార్త :**





అయ్యన్నపాలెం గ్రామానికి ఏమైంది ........ ఒకే ఇంట్లోనే ఇద్దరు, ముగ్గురికి, డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయి.... ఏకంగా ఒకే బజారులో 20 కుటుంబాలకు పైగా విష జ్వరాలతో చిన్న పెద్ద అని తేడా లేకుండా ప్రాణాలు ను అరిచేతులు పెట్టుకొని బిక్కు బిక్కు మంటూ భయభ్రాంతులు గురవుతు వైద్య సేవల కోసం ఎదురుచూస్తూ విషమించడంతో ఖమ్మం లో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి క్యు కట్టి చికిత్స పొందుతున్నట్లు తెలుస్తుంది. డెంగ్యూ కేసుల పై ప్రభాతవార్త ప్రత్యేక కథనం చండ్రుగొండ మండలం జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న అయ్యన్నపాలెం దీన గాద.... ఒక్క ... అయ్యన్న పాలెంలోనే పదుల సంఖ్యలో డెంగ్యూ కేసులు నమోదు కాగా మండలములో మరి ఎన్ని డెంగ్యూ కేసులు ఉండాలి..... సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారు అందుకు కారణాలు ఏంటి ... వాటిని ఎవరు గుర్తించాలి ,.... సంబంధిత అధికారులు గుర్తించకపోవడంతో డెంగ్యూ కేసులు చాప కింద నీరులా గుట్టు సప్పిడి కాకుండా ప్రతి ఇంట్లో కి చేరి ప్రాణాలు తీస్తుందని పలువురు కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు గతంలో అదే బజారులో గుర్రం సుమన్ అనే యువకుడు డెంగ్యూతో మృతి చెందిన ఘటన మరవకముందే అదే కుటుంబంలో సుమన్ అన్నయ్య గుర్రం సురేష్ బాబు మరియు వారి కూతురు మేఘన కు డెంగ్యూ సోకడంతో గత రెండు రోజుల నుండి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు అదేవిధంగా అదే బజారులో బరగడి వీరభద్రం, భార్య నరసమ్మ మరియు బరగడి అశోక్ డెంగ్యూ తో బాధపడుతూ పూర్తిగా కోలుకొనక ముందే వీరభద్రం కూతురు వినీల కు డెంగ్యూ సోకి ఖమ్మంలోనే చికిత్స పొందుతున్నట్లు తెలుస్తుంది సోమవారం అదే బజారులో ఒకరు మరణించగా మంగళవారం విష జ్వరాలతో పలు కుటుంబాల వారు వేరు వేరు ఆస్పత్రులలో డెంగ్యూ బాధితులు చికిత్స పొందుతున్నట్లు సమాచారం విష జ్వరాల తో ఇండ్లను వదిలి ఆత్పత్రులలోనే తమ వారిని కాపాడుకునేందుకు వేల రూపాయలతో వైద్యం చేయిస్తూ అప్పుల పాలవుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏ ఇంట్లో చూసినా విష జ్వరాలతో మంచానికే పరిమితమైన జరపీడుతులు దర్శనమిస్తున్నారు. ఈ డెంగ్యూ కేసులన్నీ కూడా ప్రభుత్వ ఆసుపత్రికి కూతవేటి దూరములోనే నమోదు కావడం గమనహార్హం పంచాయితీ పారిశుద్ధం సరిగా లేక పోవడంతోనే ఆ వీధిలో డెంగ్యూ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నట్లు తెలుస్తుంది బ్లీచింగ్ పౌడర్ కానీ దోమలు మందులు పిచికారి చేయడమే అధికారులు మరిచినారు. ఇక్కడే కాదు దాదాపు మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో మరిచిపోయిన సంగతి తెలిసిందే గతంలో వర్షాకాలం వచ్చిందంటే గ్రామ వీధుల్లో దోమల మందు పిచికారితో పాటు బ్లీచింగ్ చల్లించి మురికి నీటిని నిల్వ ఉంచకుండా కాలువలు తవ్వించి నీటిని తొలగించేవారు. అయినా ఎక్కడన్నా నీరు నిలువ ఉన్న నీళ్లలో ఆయిల్ బాల్ ను సైతం వేయించి పారిశుద్యాన్ని అదుపులో ఉంచేవారు అందుకు స్వచ్ఛమైన నీటిని ఇంటింటికి అందిస్తున్న మిషన్ భగీరథ నీటి ట్యాంకులను ప్రతి శుక్రవారం ట్యాంకుల ను క్లీన్ చేసి వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేసి నీటిని సరఫరా చేసిన సంబంధిత అధికారులు రాను రాను పంచాయతీలను పట్టించుకోకపోవడంతోనే ఈ డెంగ్యూ కేసులకు ప్రధాన కారణమని మండలములో పలువురు అభిప్రాయం పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆ గ్రామంలోని డెంగ్యూ కేసులు నమోదు కావటానికి కారణాలు గుర్తించి తగు చర్యలు తీసుకోనీ తమ ప్రాణాలను కాపాడాలని ఆ.. కాలిని వాసులు వేడుకుంటున్నారు.




## అంతర్జాతీయ పులుల దినోత్సవం

**లక్ష్మీదేవిపల్లి, జూలై 29 – ప్రభాతవార్త:**



అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం పట్టణంలోని శ్రీవిద్య పాఠశాల చెందిన విద్యార్థి విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అవగాహన సదస్సును ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కోటేశ్వరరావు ప్రారంభించి ప్రసంగించారు. వనాలు, వన్య ప్రాణులు మన జాతీయ సంపద వాటిని కాపాటం, మనందరి బాధ్యత అని తెలియజేసి విద్యార్థులకు పులి సంరక్షణ గురించి అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమం కొత్తగూడెం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, టేకులపల్లి రేంజ్ ఆఫీసర్ ముక్తార్ హుస్సేన్, పార్క్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, జయ కాంతారావు, ముక్తి వెంకటేశ్వర్లు, శ్రీవిద్య స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, కొత్తగూడెం. టేకుల పల్లి రేంజ్ సెక్షన్ ఆఫీసర్లు బీట్ ఆఫీసర్లు పార్కు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## గుర్రాయిగూడెం గ్రామాన్ని సందర్శించిన స్వచ్ఛ సర్వేక్షన్ బృందం

- స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025పై బృందం సభ్యులు సర్వే
- గ్రామస్తుల నుండి వివరాలు సేకరించిన బృందం సభ్యులు

**చండ్రుగొండ ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుర్రాయి గూడెం గ్రామాన్ని జాతీయ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025 పథకం అమలు తీరుపై కేంద్ర బృందం సర్వే నిర్వహించారు. మంగళవారం గుర్రాయిగూడెం గ్రామంలో బృందం సభ్యులు పర్యటించి గ్రామ పరిసరాలను, పరిశుభ్రతను, క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే గ్రామంలోని కొంత మంది ఇండ్లకు నేరుగా వెళ్లి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కు సంబంధించి పలు ప్రశ్నలు అడిగారు. మరుగుదొడ్లు వినియోగిస్తున్నారా లేదా..? మరుగుదొడ్డు వినియోగించిన తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కుంటున్నారా దీనిపై మీకు అవగాహన ఉందా లేదా..? ప్రతిరోజు గ్రామంలో చెత్త సేకరణకు ట్రాక్టర్ వస్తుందా.. వచ్చిన ట్రాక్టర్ తడి చెత్త, పొడి చెత్తను, వేరు వేరుగా సేకరిస్తున్నారా లేదా..? కిచెన్ గార్డెన్ పెంపకం పై అధికారులు మీకు ఇచ్చే సలహాలు ఏంటి మీరు ఎలా పాటిస్తున్నారు..? ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల మీకు కలుగుతున్న లాభాలేంటి..? అనే అంశంపై గ్రామస్తులను క్షుణ్ణంగా అడిగి వివరాలు సేకరించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్, దేవాలయాలను, సందర్శించి. మరుగుదొడ్ల ఉన్నాయా లేవా ఉంటే వినియోగంలో ఉన్నాయావా లేవా అని పరిశీలించారు. పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులకు పలు ప్రశ్నలు అడిగారు. మరుగుదొడ్డు వినియోగిస్తున్నారా.. పిల్లలు చేతులు పరిశుభ్రతపై మీరు ఇస్తున్న అవగాహన ఏంటి.. తడి చెత్త పొడి చెత్తను విద్యార్థులు వేరుగా వేస్తున్నారా లేదా.. ప్రతిరోజు పంచాయతీ ట్రాక్టర్ చెత్తను సేకరిస్తున్నారా లేదా అని అడిగి వివరాలు నమోదు చేసుకున్నారు. అనంతరం గ్రామంలో కలియతిరిగి నీటి నిలువలను, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బృందం ప్రధాన సభ్యులు జయంత్, జిల్లా స్వచ్ఛభారత్ జిల్లా కోఆర్డినేటర్ ఎం రేవతి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, ఎంపీఓ ఖాన్, పంచాయతీ కార్యదర్శి రేష్మ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## విద్యార్థులు జ్ఞాన విస్తరణకు ప్రత్యామ్నాయ మార్గం పుస్తకాలే: ఉషారాణి

- మంచి భవిష్యత్ మార్గంకు పాఠనాసక్తిని పెంపొందించుకోవాలి: సుధాకర్






**అన్నపురెడ్డిపల్లి, జూలై 29(ప్రభాతవార్త):**

ప్రవాస భారతీయుల వాసవి అసోసియేషన్... జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ల సంయుక్త సహకారంతో పాఠశాల గ్రంథాలయంకు పుస్తకాలను అందజేశారు. అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో విద్యార్థుల గ్రంథాలయంకు ప్రత్యేక గదిని కేటాయించి. విద్యాశాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారి ఉండేటి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ నై తలీమ్ సమితి జాతీయ అధ్యక్షురాలు పి ఉషారాణి,సుధాకర్ చేతుల మీదుగా గ్రంథాలయం ప్రారంభోత్సవం మంగళవారం చేశారు. సామాజిక సంస్థల సమాజ సేవలో భాగంగా ప్రవాస భారతీయ వాసవి సంఘం, జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ల సహకారంతో ముప్పై ఏడు వేలు తొమ్మిది వందలు ఆరవైఎనిమిది రూపాయలు విలువ గల వివిధ రకాల పుస్తకాలను విద్యార్థుల గ్రంథాలయంకు వితరణ చేశారు.జాతీయ నై తలీమ్ సమితి అధ్యక్షురాలు మాట్లాడుతూ ఉషారాణి మాట్లాడుతూ టీవీలు మొబైల్లు వీక్షించడం వల్ల మానవుని ఆలోచన శక్తి స్తంభించిపోతుందన్నారు. విద్యార్థులు జ్ఞాన విస్తరణకు ప్రత్యామ్నాయ మార్గం పుస్తకాలే అని. పుస్తకాల అభ్యాసాలతోనే విశ్లేషణాత్మక సృజనాత్మక ఆలోచన శక్తి పెరుగుతుందని వివరణ ఇచ్చారు.సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి భవిష్యత్ మార్గంకు పాఠనాసక్తిని పెంపొందించుకోవాలన్నారు. విద్యాశాఖ మండలాధికారి మాట్లాడుతూ ఎంఈఓ ఆనందకుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అపార జ్ఞాన ఖనిజంకు చినిగిన చొక్కా వేసుకున్న పర్వాలేదు కానీ మంచి పుస్తకం కొనుక్కో అను పదాన్ని ఉటంకించారు. ఉపాధ్యాయుడు శంకర్ మహదేవన్ మాట్లాడుతూ ఒక్క పుస్తకం మాత్రమే ఎన్నో లక్షల మస్తిష్కాలను కదిలించగలదన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరావు, ఉపాధ్యాయులు శాంతకుమారి, రాజ్యాలక్ష్మి, పద్మ సుశీల, మోతీలాల్, జయరాం, మీరహుస్సైన్, శ్రీనివాసరావు, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, సీఆర్పీలు శిరీష, నాగమణి, సీసీఓ రమణ తదితరులు పాల్గొన్నారు.

# దుర్మార్గపు కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడండి

- కాంగ్రెస్ వైఫల్యాలని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ మట్టి కరిపించాలి
- ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన భయపడేది లేదు
- విలేకరుల సమావేశంలో లింగాల కమల్ రాజు వెల్లడి



**చింతకానీ ప్రభాతవార్త జూలై 29:**

రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ దుర్మార్గ పాలనకు చరమగీతం పాడాలని ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు తెలిపారు మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో చింతకాని ముదిగొండ బోనకల్ మండలాలకు సంబంధించిన ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఖేల్ ఖతం చేయాలని ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలన్నారు అంతే కాకుండా ఎన్నికల సమయం లో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చనీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు కేసీఆర్ పరిపాలనలో పల్లెలన్నీ పరిపూర్ణంగా అభివృద్ధి చెందాయని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో పల్లెల్లో చెత్త పేరుకు పోతున్న గాని పట్టించుకునే నాధుడే లేడన్నారు స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించలేని దుర్మార్గపు దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వ ఉందని బిసి రిజర్వేషన్ పేరుతో కాలయాపన చేస్తుందని ఆయన దుయ్యబట్టారు ఇప్పటికైనా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో సమాధానం చెప్పాలన్నారు కేసీఆర్ పరిపాలనలో ప్రతి పేదవాడికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ,చింతకాని మండలంలో 3264 మంది దళితులందరికీ దళిత బందు అందజేయడం జరిగిందన్నారు కార్యకర్తలు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని రాబోయేది కేసీఆర్ ప్రభుత్వం వస్తుందని ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులకు తగిన మూల్యం చెల్లిద్దామని ఆయన భరోసా కల్పించారు.

## నా ప్రాణం ఉన్నంతవరకు బిఆర్ఎస్‌లోనే ఉంటా: పుల్లయ్య

నా ప్రాణం ఉన్నంతవరకు టిఆర్ఎస్ పార్టీలోనే ఉంటానని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య పేర్కొన్నారు ఇటువలే కాలంలో పెంట్యాల పుల్లయ్య కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నాడని ఆరోపణలు రావడంతో మంగళవారం విలేకరులతో ఆయన ముఖాముఖిగా మాట్లాడారు కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రసక్తి లేదని బిఆర్ఎస్ లోనే కెసిఆర్ నాయకత్వంలో పనిచేస్తానని ఒకవేళ కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో లేకుండా ఉంటే అవసరమైతే టిడిపి పార్టీలో నైన్న కొనసాగితను తప్ప కాంగ్రెస్ లోకి ఎట్టి పరిస్థితిలో వెళ్ళనని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో చింతకాని ముదిగొండ బోనకల్ ఆ పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు ,లక్ష్మారెడ్డి పెంట్యాల పుల్లయ్య నాయకులు గురజాల హనుమంతరావు పోట్ల ప్రసాద్ బొడ్డు వెంకట రాములు వేముల నర్సయ్య,ఆయా గ్రామాల కార్యకర్తలు ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు




# రైతులకు యూరియా అందుబాటులో

**ముదిగొండ ప్రభాతవార్త:**



ముదిగొండ మండలంలో ముదిగొండ ,మేడేపల్లి సొసైటీ,ఎరువుల దుకాణాల్లో రైతులకు యూరియా అందుబాటులో ఉంది.ఇప్పటివరకు 612మెట్రిక్ టన్నులు కేటాయించాగా 102 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, యూరియా అవసరమైన రైతులు ఆందోళన చెందకుండా యూరియా ని సద్వినియోగం చేసుకోవాలి. ఓ ప్రకటనలో తెలిపిన మండల వ్యవసాయ అధికారిణి సరిత.

# సీజనల్ వ్యాధుల అప్రమత్తంగా ఉండాలి

- డిఎం అండ్ హెచ్ ఓ బి.కళావతి భాయి

**బోనకల్, ప్రభాతవార్త :**

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా వైద్యా మరియు ఆరోగ్య శాఖ అధికారి డ్పా తీ కళావతి మంగళవారం సందర్శించారు. వీశి లో వస్తున్న జ్వరం కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు ఫార్మసీ రూం మరియు డిస్పెన్సరీ తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా మందుల కొరత లేకుండా సకాలం లో ఇండెంట్ చేసుకోమని తెలిపారు. బోనకల్ గ్రామ పంచాయితీ కార్యాలయం లో గ్రామ సభ లో పాల్గొని, సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించారు. అనంతరం డ్రై డే లో భాగం గా దోమలకు బ్రీడింగ్ సోర్స్ గా ఉన్నటువంటి విళీశి కెనాల్ ను విసిట్ చేశారు. మరియు గ్రామ పంచాయితీ వారికి కెనాల్ లో ఉన్న వ్యర్థాలను తీయించు లాగున చర్యలు తీసుకోవాలని కోరారు. మరియు నీరు నిల్వలు లేకుండా



చూడాలని సూచించారు. కెనాల్ నందు ఆయిల్ బాల్స్ ను వేయించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి వేముల స్రవంతి, పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు , సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, బోనకల్ పి ఏ సి ఎస్ చైర్మన్ చావా వెంకటేశ్వరావు, హెల్త్ సూపర్ వైజర్ దానయ్య, ఏఎన్ఎంలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గ్రామాలలో ఇళ్లపై నుంచి ఉన్న విద్యుత్ తీగల తొలగింపు

**ముదిగొండ ప్రభాతవార్త:**



ముదిగొండ మండల పరిధిలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను ఖమ్మం విద్యుత్ శాఖ సూపరింటెండిగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసా చారి ముదిగొండ లో మంగళవారం రోజున రివ్యూ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముదిగొండ మండలంలోని ముదిగొండ,వలభి మరియు పమ్మి గ్రామాల్లో ఇళ్ల మీదుగా వెళ్తున్న విద్యుత్తు లైన్స్ యొక్క మార్పిడి మరియు ఇంటి లైన్లు కొత్తగా విద్యుత్ శాఖ ద్వారా ఏర్పాటు చేస్తున్న లైన్స్ యొక్క పనితీరును పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు మరియు కాంట్రాక్టర్లు కలసి పనులు వేగవంతం చేసి త్వరితగతిని పూర్తి చేయవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ ఇ తో పాటు డివిజనల్ ఇంజనీర్ సిహెచ్. నాగేశ్వరావు,ఎడిఇ బి. రామకృష్ణ మరియు ముదిగొండ పమ్మి ఏఇ లు యం.శ్రీనివాస్ వి.నారాయణ , సిబ్బంది మరియు స్థానిక గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జికేఓసి నందు వన మహోత్సవము...

- మొక్కలు నాటిన సీఎండీ బలరాం

**రుద్రంపూర్, జూలై 29 – ప్రభాతవార్త:**







సింగరేణి వ్యాప్తంగా తలపెట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం ఏరియా లోని జికేఓసిలో గల డంప్ యార్డ్ పై వనమహోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం పాల్గొన్నారు.ముందుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలేం రాజు వారికి పుష్పగుచ్చాన్ని ఇచ్చి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ... సింగరేణి సంస్థ మొక్కలు నాటడంలో ముందు వరుసలో ఉంటుందని బొగ్గు ఉత్పత్తిలో భాగంగా సింగరేణి సంస్థ తప్పక మొక్కలు/చెట్లను నాటాలని అలాగే చుట్టుపక్కల ప్రభావిత ప్రాంతాల వారికి కూడా మొక్కలను నాటి వాటిని పరిరక్షించేలా ప్రోత్సహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వారు ఇప్పటివరకు 19,775 మొక్కలను నాటడం జరిగిందని ఈరోజు ఈ కార్యక్రమంలో 225 మొక్కలను నాటి 20,000 మొక్కలు నాటుతానని తెలియజేశారు. ప్రతి ఉద్యోగి మొక్కను నాటడం బాధ్యతగా స్వీకరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం వలన వాతావరణ సమతుల్యమై ప్రకృతి విపత్తులు సంభవించకుండా ఉంటాయని తెలియజేశారు.ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం గారు మాట్లాడుతూ వనమహోత్సవములో భాగంగా కొత్తగూడెం ఏరియా కు నిర్దేశించిన 85 హెక్టార్లలో 3.5లక్షల మొక్కలు నాటాడానికి ప్రణాళికలు చేస్తున్నామని, అన్నారు. గౌరవ చైర్మన్ గారు ఒక్కరే 20 వేల మొక్కలు నాటి మన అందరికీ ఆదర్శంగా ఉన్నారని, ఈరోజు కొత్తగూడెం జీకే ఓసీ డంప్‌పై 225 మొక్కలు నాటడం ద్వారా ఈ రికార్డు సొంతం అవుతుందని ఆ రికార్డును మన కొత్తగూడెం ఏరియాలో నెలకొల్పడం ఎంతో గర్వించదగిన విషయమని అన్నారు.సీఎండీ చేసిన మొక్కల నాటే బృహత్పర కృషికి గుర్తింపుగా విశ్వగురు వారు వరల్డ్ రికార్డులో చోటు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఈ ఎం) డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు, కొత్తగూడెం ఏరియా జిఎం ఎం షాలెం రాజు, డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ కృష్ణగౌడ్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కోటేశ్వరరావు, జిఎం ( సిడిఎన్ ) ఎస్.డి ఎం సుభాని, కర్ణాకర్ రెడ్డి, ఇంట్రెప్రెనేర్, లిగ్నేంటింగ్ మైండ్స్ స్మార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వాక్ ఫర్ వాటర్, సత్యవోలు రాంబాబు, ఎండి విశ్వగురు వరల్డ్ రికార్డ్స్, జిఎం ఎన్విరాన్మెంట్ బి సైదులు, ఎస్ ఓ టు జిఎం జి.వి కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా ఉషూ ఉమెన్స్ లీగ్‌లో జిల్లాకు 4 పతకాలు

**కొత్తగూడెం టౌన్, జూలై 29 – ప్రభాతవార్త:**



ఈ నెల 27వ తేదీన సంగారెడ్డిలో జరిగిన ఖేలో ఇండియా ఉషు ఉమెన్స్ లీగ్‌లో భద్రాద్రి కొత్తగూడెం క్రీడాకారులు 4 పతకాలు గెలుపొందారు. వాటిల్లో ఒకటి రజత , మూడు కాంస్య పతకాలు ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి, స్కూల్ గేమ్స్ కార్యదర్శి నరేష్, క్రీడాకారులను అభినందించారు. జిల్లా ఉషు అసోసియేషన్ కార్యదర్శి రఘు కోశాధికారి భీమ్‌రాజ్, కోచ్‌లు రమేష్, ఓం ప్రకాష్‌లు పాల్గొన్నారు. అండర్ 12లో చిత్రా వర్షిణి, అండర్ 14లో భావన, పాసి లావణ్య, 14 సంవత్సరాల కంటే పైబడిన వారిలో పాసి నందినిలు పతకాలు సాధించారు.

# ఇంకెన్నాళ్లీ నిరీక్షణ...?

-గ్రామాల్లో పట్టు తప్పుతున్న ప్రజా పాలన..
- కొన్ని నెలల నుండి సాగుతున్న ప్రత్యేక అధికారుల నిధులు లేమి పాలన
- పని భారంతో కార్యదర్శుల బెంబేలు
- స్థానిక ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న నాయకులు

**కరకగూడెం,ప్రభాత వార్త:** ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో పట్టుతప్పుతున్న ప్రజా పాలన .గ్రామాలలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు పూర్తిస్థాయిలో చేరకపోవడంతో ప్రజలు ప్రభుత్వ పథకాల కోసం సమస్యల పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారు. గ్రామ సర్పంచుల పదవీకాలం ముగిసి దాదాపు కొన్ని నెలలు గడుస్తుండటంతో పాటు ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎంపీపీల పదవి కాలం కూడా ముగిసి నెలల కాలం అవుతుంది. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించకపోవడంతో గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. గత కొన్ని నెలల నుండి గ్రామాల్లో ప్రత్యేక పాలన కొనసాగుతుండటంతో గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ లకు కేటాయించిన ప్రత్యేక అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలు తెలియజేస్తున్న సమస్యలను నిరంతరం తీర్చడానికి కృషి చేస్తున్నారు. గ్రామాలలో ఇటీవల కార్యదర్శులకు పని భారం పెరగడంతో పాటు వివిధ సర్వేలను కూడా కార్యదర్శులు నిర్వహించాలని తెలపడంతో కార్యదర్శులు తమ విధులు,నిర్వహించలేక మరోవైపు సర్పంచుల విధులు కూడా నిర్వహించలేక తలకు మించిన భారంతో అవస్థలు పడుతూ గ్రామాల్లో సమస్యలు రాకుండా నిరంతరం కష్టపడుతున్నారు. చాలా గ్రామాలలో ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీలకు అందుబాటులో ఉండటం లేదు. ఒక్కొక్క ప్రత్యేక అధికారులకు మూడు నాలుగు గ్రామాలు కేటాయించడంతో వారి సొంత ఉద్యోగ విధులు నిర్వహించలో గ్రామాల్లో ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహించాలో తెలియక ఎక్కడ అందుబాటులో ఉంటున్నారో ఎప్పుడు అందుబాటులో ఉంటారోనని ప్రజలు తెలుపుతున్నారు. ప్రత్యేక అధికారులు అందుబాటులో లేకుండా గ్రామ కార్యదర్శులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నప్పటికీ వివిధ సర్వేల విధులతో ఎప్పుడు ఎక్కడ ఉంటున్నారో ఏ మీటింగ్ లో పాల్గొనాలి వస్తుందో వారికే తెలియని పరిస్థితి




ఏర్పడింది. వివిధ సర్వేల నిర్వహణ భారంతో కార్యదర్శులు సర్వే పనుల్లో మీటింగ్లో బిజీగా ఉండటంతో గ్రామ పంచాయతీ లలో అందుబాటులో లేకపోవడంతో ఇందిరమ్మ ఇండ్ల గురించి గానీ ఇతర పనుల గురించి గానీ సందేహాలను నివృత్తి చేసుకోలేక ప్రజలు వారి సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. గ్రామాల్లో సర్పంచ్ గా, ఎంపీటీసీగా పనిచేసి పదవి కాలం అయినవారు గ్రామ సమస్యల పైన పెద్దగా పట్టించుకోవడం లేదు. త్వరలో ఎన్నికలు ఉంటాయని చెబుతుండటంతో ఎప్పుడు ఎన్నికలు వస్తాయోనని మళ్లీ రిజర్వేషన్లు ఎలా ఉంటాయో అని తమకు అనుకూలంగా ఉంటాయో ఉండవో అని వారు ప్రజలను వారి సమస్యలను పట్టించుకోవడం లేదు. అదేవిధంగా అందరూ నాయకులు తమ తమ రిజర్వేషన్ల గురించే దృష్టి పెట్టడంతో గ్రామాల్లో ఏ చిన్న సమస్య వచ్చిన ప్రజలు అధికారుల పైన ఆధారపడి ఉండాల్సి వస్తుంది. మరోవైపు వర్షాకాలం ముంచుక రావడంతో వర్షాకాలం ప్రారంభం కావడంతో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో పరిశుద్ధ నిర్వహణ సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. గ్రామాలకు కేటాయించాల్సిన నిధులు సక్రమంగా విడుదల కాకపోవడంతో పారిశుధ్య నిర్వహణ భారంగా మారుతుంది. కొన్ని గ్రామాల్లో పరిశుద్ధ నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ఆదేవిధంగా రైతులకు తలెత్తుతున్న సమస్యల పరిష్కారానికి స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధులు గతంలో చూసుకునేవారు. ప్రస్తుతం అందరూ మాజీలు కావటంతో మండల స్థాయిలో కొద్దిమంది అధికారులు కూడా మారిపోవడంతో మాజీ సర్పంచులు అధికారుల వద్దకు వెళ్లలేక పోతున్నారు. ప్రస్తుతం రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వర్షాకాలం సీజన్ కావడంతో వరి నారుమల్లు వేయటం నాట్లు వేయడంతో పాటు ఇతర పురుగుమందులు యూరియా బస్తాలు మొదలైనవి అవసరాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉంటే వారి ద్వారా ప్రజలు తమ సమస్యలను తీర్చుకునే అవకాశం ఉండేదని వాపోతున్నారు. ప్రభుత్వం ఇటీవల మాఫీ చేసిన రుణమాఫీ గాని చాలామందికి వర్తించకపోవడంతో రైతులు వ్యవసాయ కార్యాలయాలు బ్యాంకుల చుట్టూ తిరిగారు. అదేవిధంగా ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో రైతు భరోసా డబ్బులు రాని రైతులు తమ సమస్యను చెప్పుకోవడానికి వ్యవసాయ అధికారుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లు యువ వికాస్ లోన్లు వీటికి సంబంధించిన వివరాలు కూడా ఎవరికి చెప్పుకోవాలో సందేహాలను ఎవరిని అడగాలో తెలియక మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కొందరు సమస్యలను పట్టించుకుంటే మరి కొందరు పదవులు లేవని చెప్పి సమస్యలను పట్టించుకోకపోవడంతో ప్రజలు ఎక్కడికి వెళ్లాలో ఎవరికీ చెప్పుకోవాలో తెలియక సతమతమవుతున్నారు. ఈ సందర్భంలో సర్పంచులు ఎంపీటీసీలు, జడ్పిటిసి, ఎంపీపీ నాయకులు పదవులలో ఉంటే వారి వారి గ్రామాలకు సంబంధించిన రైతుల సమస్యల పైన అధికారుల చుట్టూ తిరిగే అవకాశం ఉండేదని ప్రజలు వాపోతున్నారు. నెలల నుండి స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో ఆశావాహులు రిజర్వేషన్ల పైన ఆధారపడి ఉన్నారు. ప్రభుత్వం ఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తుందోనని ఎదురు చూస్తూ స్థానిక ప్రజాప్రతినిధులు లేని లోటును అధికారులు ఎంతగానో సమస్యలను తీరుస్తున్నప్పటికీ విధుల భారం పెరగడం వలన గ్రామాలలో ప్రజా పాలన పట్టు తప్పుతుంది.ఇకనైనా కోర్ట్ ఇచ్చిన తీర్పు ప్రకారం సెప్టెంబర్ 30లోగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తార లేదా వేచిచూడాలి.

## తేనెటీగల పెంపకం ఒక లాభదాయక వృత్తి మాత్రమే కాదు.. పర్యావరణ హితం కూడా

- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్
- 100 మంది సింగరేణి ప్రాంత మహిళలకు తేనెటీగల పెంపకం కిట్ల పంపిణీ
- పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి పాటిల్, డైరెక్టర్ (పా), డైరెక్టర్లు

**కొత్తగూడెం, జూలై 29 – ప్రభాతవార్త:** తేనెటీగల పెంపకం ఒక లాభసాటి వృత్తి మాత్రమే కాక పర్యావరణకు మేలు చేసే ఒక మంచి కార్యక్రమమని, 100 మంది సింగరేణి ప్రాంత మహిళలకు ఈ వృత్తిలో ఉచిత శిక్షణ ఇచ్చి, కిట్లను కూడా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. కొత్తగూడెం హెడ్ ఆఫీస్లో మంగళవారం జరిగిన తేనెటీగల పెంపకం కిట్ల పంపిణీ సభా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా సింగరేణి సంస్థ కోట్లాది రూపాయల వ్యయంతో అనేక నిర్మాణాలను సమీప గ్రామాల్లో చేపడుతుందని, అలాగే స్థానికుల ఉపాధి అవకాశాలు పెంచడం కోసం ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎన్నో ఉచితంగా అందిస్తోందన్నారు. తేనెటీగల వంటి కీటకాలు మొక్కలపై తిరుగుతూ పరాగ సంపర్కానికి ప్రోది చేస్తాయని, తద్వారా వివిధ రకాల పంటలు బాగా పండుతాయన్నారు. కనుక ఇది పర్యావరణకు, పంటలకు మేలు చేసే వృత్తి అని పేర్కొన్నారు. పంటలకు సమీపంలో వీటి పెంపకం చేపడితే మరింత లాభదాయకంగా ఉంటుందన్నారు. ఖర్చుకు వెనకాడకుండా 100 మంది మహిళలకు ఉచితంగా శిక్షణ అందించాలని, కంపెనీ అందించిన తేనె తొట్టెల కిట్లతో పెద్ద ఎత్తున తేనె ఉత్పత్తి చేయాలని, మార్కెట్లో తేనెకు ఉన్న గిరాకీతో లాభాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన డైరెక్టర్ పా గౌతమ్ పోట్రు మాట్లాడుతూ... సింగరేణి సంస్థ సమీప ప్రాంత అభివృద్ధికి, ప్రజల జీవనోపాధికి తీసుకుంటున్న చర్యలు అద్భుతమని, కంపెనీ అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అతిథిగా పాల్గొన్న కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ... తేనెటీగలపై మహిళలకు ప్రత్యేక ఉపాధి అవకాశ శిక్షణ ఇచ్చిన సింగరేణికి అభినందనలు తెలిపారు. తేనెటీగలకు అనువైన తగు పంటలను కూడా చేపట్టాలని, మునగ, వేప, కూరగాయల వంటివి కూడా సాగు చేయడం మరింత మేలు కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన మహిళలకు తేనెటీగల పెంపకం బాక్సులను, రక్షణ శిరస్త్రాణాలను, చేతి తొడుగులను ఇంకా ఇతర పరికరాలను అతిథులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు, గుర్తింపు సంఘం (ఏఐటియుసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియుసి) వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటా చారి పాల్గొన్నారు.



## తాను ఒక్కడే.... 20,000 మొక్కలు

- పర్యావరణంపై అభిమానంతో...
- 20 వేల మొక్కలు నాటి అరుదైన మైలురాయిని దాటిన సింగరేణి సీఎండీ
- తన పుట్టిన రోజున 225 మొక్కలను నాటి వరల్డ్ రికార్డు నమోదు

**రుద్రంపూర్, జూలై 29 – ప్రభాతవార్త:** ఒకే ఒక్కడు.... 20 వేల మొక్కలు... దేశంలో మరెక్కడ నమోదు కాని విశిష్టమైన రికార్డు సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తాను ఆరేళ్ల క్రితం చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగింపుగా మంగళవారం నాడు తన పుట్టినరోజు సందర్భంగా మరో 225 మొక్కలు నాటి తానొక్కరే 20 వేల మొక్కలను నాటిన అరుదైన మైలురాయిని అధిగమించి ప్రపంచ రికార్డు సృష్టించారు. కొత్తగూడెం ఏరియాలో జీకే ఓపెన్ కాస్ట్ కు సమీపంలో మంగళవారం ఉదయం ఆయన ఏక బిగిన 225 మొక్కలను స్వయంగా నాటి నీరు పోశారు. పర్యావరణకు మేలు చేసే ఈ అరుదైన సందర్భాన్ని ప్రముఖ అంతర్జాతీయ సంస్థ అయిన విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు వీక్షించారు. అనంతరం జరిగిన సభా వేదిక పైన ఎన్.బలరామ్కు సర్టిఫికెట్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ పత్రాన్ని అందజేశారు. పర్యావరణ హితం కోరి 20 వేల మొక్కలను స్వయంగా నాటి వాటిని మినీ వనాలుగా పెంచడం ప్రపంచంలోనే ఒక అరుదైన రికార్డుగా భావిస్తూ ఈ వరల్డ్ రికార్డ్స్ పత్రాన్ని అందజేస్తున్నట్లు విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ మేనేజింగ్ డైరెక్టర్ సత్య ఒలు రాంబాబు పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ అధికారుల్లో ఇలాంటి ఘనతను దక్కించుకున్నది బలరామ్ అని కొనియాడారు.. ఈ సందర్భంగా ఛైర్మన్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ... చిన్నతనం నుంచి తనకు మొక్కలు నాటడంపై ఎక్కువ ఆసక్తి ఉండేదని, సింగరేణికి వచ్చాక ఒక రెండు ఎకరాల స్థలంలో మొక్కలు నాటాలని మొదట అనుకున్నప్పటికీ, ఆ తరువాత సంస్థ చేపట్టిన పర్యావరణ కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని సింగరేణిలోని అన్ని ఏరియాల్లోనూ తాను మొక్కలు నాటానని, 35 ప్రదేశాలలో తాను పెద్ద మొత్తంలో నాటిన మొక్కలు మినీ అడవులుగా రూపుదిద్దుకోవడం, అందులో పశుపక్షాదులు చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ క్రమంలో తాను ఈరోజు చేరుకున్న 20వేల మొక్కల అరుదైన రికార్డును తన తల్లిదండ్రులకు, సింగరేణి కార్మికులకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాక్ ఫర్ వాటర్ సంస్థ హైదరాబాద్కు చెందిన ప్రముఖ పర్యావరణహిత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు కరుణాకర్ రెడ్డి,డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్డీఎం సుభాని, కొత్తగూడెం జీఎం షాలెం రాజు, జీఎం(ఎన్విరాన్మెంట్) సైదులు, గుర్తింపు సంఘం నాయకులు జక్కుల



గట్టయ్య, ప్రాతినిధ్య సంఘం నాయకులు ఎండీ రజాక్, అధికారుల సంఘం నాయకులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

**- అసాధారణం..అనితర సాధ్యం ఎన్.బలరామ్ వృక్ష మహా యజ్ఞం**

మహబూబ్ నగర్ జిల్లాలో ఒక మారుమూల తిరుమలగిరి గ్రామంలో జన్మించి, చిన్నతనం నుంచి పేదరికంలో అనేక కష్టాలను ఎదుర్కొని పై స్థాయికి ఎదిగిన ఎన్.బలరామ్ పర్యావరణ పట్ల తనకు గల అభిమానంతో మొక్కలు నాటడాన్ని ఒక ఇష్టమైన కార్యక్రమంగా చేపట్టారు. 2019 జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా 108 మొక్కలను కొత్తగూడెం బంగ్లోస్ ఏరియాలో నాటి తన వృక్షమహా యజ్ఞాన్ని ప్రారంభించారు. అనంతరం సింగరేణిలోని మొత్తం 12 ఏరియాల్లో 56 ప్రదేశాలలో ఆయన విస్తృతంగా మొక్కలు నాటారు. సంస్థలో ఉన్నతాధికారిగా ఉంటూ, తన విధులలో తలమునకలై ఉన్నప్పటికీ పర్యావరణ పట్ల ప్రేమతో ఆయన మొక్కలు నాటడానికి సమయాన్ని కేటాయిస్తూ ప్రతి పర్యావరణ దినోత్సవం, పండుగలు, ముఖ్యమైన దినాలలో ఆయన మొక్కలు నాటారు. ప్రతి చోటా కనీసం 50 మొక్కలు నుండి గరిష్టంగా 1,250 మొక్కలను తాను ఒక్కడే ఏక దిగిన నాటుతుండేవారు. మొక్కలు నాటే సందర్భంలో ఆయన ఇతరుల సహకారం తీసుకునేవారు కాదు. సాధారణంగా ఉన్నత స్థాయి అధికారులు మూడు నాలుగు మొక్కలు నాటి అనంతరం సందేశాలు ఇచ్చి వెళ్లిపోవడం మనం గమనిస్తాం. కానీ ఎన్.బలరామ్ అన్ని మొక్కలు తానే నాటడం ఒక అరుదైన విశేషం. రామగుండం3 ఏరియాలోని ఓపెన్ కాస్ట్ బర్డన్ డంపుపై 2019 సెప్టెంబర్ 15 న 1,251 మొక్కలను తాను ఒక్కడే నాటి రికార్డు సృష్టించారు.

**- రాష్ట్ర మంత్రులు కోమటి రెడ్డి, కొండా సురేఖ, సీతక్క అభినందనలు...**

సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ స్వయంగా 20 వేల మొక్కలు నాటి ప్రపంచ రికార్డును సృష్టించడంపై రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ నాయకత్వానికి గొప్ప ఉదాహరణ, అర్థవంతమైన కార్యాచరణ ద్వారా ప్రతీ ఒక్కరిలో స్ఫూర్తి నింపే ప్రయత్నమని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొంటున్న సింగరేణిని ప్రశంసించారు. అలాగే సింగరేణిలోని గుర్తింపు, ప్రాతినిధ్య, అధికారుల సంఘ నాయకులు, ఉద్యోగులంతా దినిపై తమ హర్షం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు వేగవంతం చేయాలి

**-ఎంత వేగంగా ఇల్లు పూర్తి చేస్తే, అంతే వేగంగా ప్రతివారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు జమ**

**-అర్హులందరికీ విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

రఘునాథపాలెం జూలై 29 ప్రభాత వార్త

ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా అధికారులు సహకరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ గ్రామంలో జిల్లా కలెక్టర్, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన లబ్ధిదారులు చేపట్టిన ఇండ్ల నిర్మాణాలను మంగళవారం తనిఖీ చేశారు. ఇంటి నిర్మాణం, పనులలో నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు సత్వరమే ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. వివిధ కారణాల వల్ల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్ధిదారులను కలిసి, వారికి ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా ఇండ్ల నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారును కలెక్టర్ ఆదేశించారు.



ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి, ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంట వెంటనే డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెరగాలని, మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ అయ్యే విధంగా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. శ్రావణ మాసంలో పెండింగ్ ఇండ్ల మార్కింగ్ పనులు కూడా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రణలో ఉండేలా మండల స్థాయి కమిటీ పని చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యే విధంగా అధికారులు లబ్ధిదారులతో చర్చలు జరపాలని కలెక్టర్ తెలిపారు. నగదు సమస్య ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించేందుకు కార్యచరణ చేపట్టాలని అన్నా రు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు క్యాప్చర్ చేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని, లబ్ధిదారులకు ప్రభుత్వ తరఫు నుంచి ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని, మన దగ్గర పెండింగ్ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్ళేందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని, జిల్లాలో ఎక్కడైనా ఇసుక సరఫరా కోసం వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట జడ్పీ సీఇవో దీక్షా రైనా, రఘునాథపాలెం తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో ఆరోగ్యకరమైన మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

ఖమ్మం కార్పొరేషన్ జూలై 29: ప్రభుత వార్త

భావితరాలకు పచ్చదనం ఇచ్చే మొక్కలు పెంచే వన మహోత్సవం కార్యక్రమం విజయవంతానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. రఘునాథపాలెం మండలం జింకల తండా గుట్ట వద్ద వన మహోత్సవం వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుకోసం మేగా బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి అనువైన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. గుర్తించిన స్థలంను ఎర్రమట్టితో చదునుచేసి మంత్రులతో వివిపి మెగా ప్లాంటేషన్ లో మొక్కలు నాటే కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



మాట్లాడుతూ,.. వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వన మహోత్సవం క్రింద బ్లాక్ ప్లాంటేషన్ కొరకు జిల్లాలో గుర్తించిన స్థలాల లెవెలింగ్, గుంతల తవ్వకం పనులు, అవసరమైన మొక్కలు, మంత్రి వర్యులచే మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను ప్రణాళికా ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నర్సరీలో అందుబాటులో ఎన్ని ఎత్తైన మొక్కలు ఉన్నాయి, బయట నుంచి ఎన్ని తెప్పించుకోవాలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ కోసం గుర్తించిన స్థలాలలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన, ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచాలని అన్నారు. నాటిన మొక్కలకు రెగ్యులర్ గా నీళ్లు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, రఘునాథపాలెం తహసీల్దార్ శ్వేత, ఎంపీడివో, అటవీ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా అప్రమత్తంగా ఉండాలి

**-గర్భిణీ స్త్రీలల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి**

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :

వర్షాకాలంలో ఆదివాసి గిరిజన గ్రామాలలో వైరల్ ఫీవర్, డెంగ్యూ,మలేరియా వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపి అన్ని రకాల టెస్టులు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయితే తప్పనిసరిగా వైద్య సేవలు అందించాలని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా వైద్య శాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి లేబరేటరీ, ఆపరేషన్ థియేటర్, గర్భిణీ స్త్రీల కాన్పుల గది, కంటి ఆపరేషన్ల వార్డు, అల్ట్రా సౌండ్ స్కానింగ్ గది మరియు రికార్డులను పరిశీలించారు. గిరిజనులకు అందిస్తున్న వైద్య సౌకర్యాల గురించి ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలనుండి వివిధ రకాల జబ్బులకు వైద్యం చేయించుకోవడానికి గిరిజనులు వస్తూ ఉంటారని, వారికి సరైన వైద్యం చేసి మందులు అందజేయాలని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడకుండా



వారి గ్రామాల నుండి అంబులెన్స్ లో తీసుకొని రావాలని, డెలివరీ అయ్యే వరకు పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉన్నది లేనిది పరిశీలించి, తల్లితోపాటు బిడ్డ కూడా సక్రమంగా వైద్య చికిత్సలు చేయాలని అన్నారు. పీహెచ్సీ పరిధిలో పనిచేసే సిబ్బంది గర్భిణీ స్త్రీల పట్ల జాగ్రత్తలు తీసుకొని వారికి నెలసరి చికిత్సలు ఏ విధంగా తీసుకోవాలో అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం వివిధ వార్డులలో చికిత్స పొందుతున్న రోగులను ఆస్పత్రిలో వైద్య సేవలు సక్రమంగా అందుతున్నది, లేనిది అడిగి తెలుసుకున్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలు సమయానుకూలంగా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో సంబంధిత వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. లేబరేటరీ మరియు వార్డులలో ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే దానికి సంబంధించిన ప్రతిపాదనలు తనకు సమర్పించాలని ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణకు సూచించారు. అంతకుముందు ఐటీడీఏ ప్రాంగణంలోని వైటీసీ పక్కన గల గిరిజన మహిళ ఆరోగ్య కార్యకర్తల శిక్షణా కేంద్రాన్ని సందర్శించి, శిక్షణ తీసుకుంటున్న మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా కరెంటు మంచినీటి సౌకర్యం, టాయిలెట్లు, బాత్రూంలు, డోర్లు వారికి సౌకర్యంలా ఉండేలా మరమ్మత్తులు చేయించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఎం హెచ్ ఓ సైదులు, ఏటీడీఓ అశోక్ కుమార్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, డిప్యూటీ డిఎంహెచ్ఓ చైతన్య, టి ఏ శ్రీనివాస్, హెచ్ ఈ వోలు కృష్ణయ్య, లింగా నాయక్, శిక్షణ కేంద్రం ట్యూటర్లు లక్ష్మి, పావని, వార్డెన్ సుశీల, ఏరియా ఆసుపత్రి డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభం

ఖమ్మం కల్చరల్ జులై 29 ప్రభాతవార్త




శిక్షణా తరగతుల ద్వార మహిళల్లో ఆత్మస్థైర్యం, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుంది. సుమన్ చక్రవర్తి ఖమ్మం నగరంలోని విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ నందు సమర్ధానం ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగు ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ టూరిజం శాఖ ఖమ్మం జిల్లా అధికారి సుమన్ చక్రవర్తి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సమన్ చక్రవర్తి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఇలాంటి శిక్షణ తరగతుల వల్ల ఆత్మస్థైర్యం పెరుగుతుందని సూచించారు. శిక్షణ అనంతరం ఏదైనా చిన్న కంపెనీలో పని చేసినట్లయితే తద్వారా అనుభవాన్ని గడించవచ్చు అన్నారు. సమాజంలో మహిళలు అభివృద్ధి చెందేందుకు ఇలాంటి శిక్షణ తరగతుల దోహద పడతాయన్నారు. ఈ సందర్భంగా సమర్ధనం ట్రస్టు నిర్వాహకులను అభినందించారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్,మెటీరియల్, నోట్ బుక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్స్ కోడిరెక్క ఉమా శంకర్ , మేనేజర్ ఆవులూరి సౌమ్య , ట్రైనర్ కల్లెపు అఖిల , ఇంగ్లీష్ అధ్యాపకులు సతీష్ , మోహన్ తదితరులు పాల్గొన్నారు .

# మలేరియా వ్యాధులు ప్రబలకుండా వైద్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**-ఐటీడీఏ అదనపు వైద్యాధికారి డా.సైదులు**

భద్రాచలం, ప్రభాతవార్త :



ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆదివాసి గిరిజన గ్రామాలలో సీజనల్గా వచ్చే డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వ్యాధులు ప్రబలకుండా సంబంధిత మలేరియా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గ్రామాలలో మలేరియా, డెంగు, టైఫాయిడ్ వ్యాధులు కట్టడి చేసి మరణాలు జరగకుండా చూడాలని ఐటీడీఏ అదనపు వైద్యాధికారి డాక్టర్ సైదులు అన్నారు.మంగళవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచనల మేరకు మలేరియా నోడల్ పర్సన్స్, సబ్ యూనిట్ ఆఫీసర్స్, టెక్నికల్ సూపర్వైజర్స్ తో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ అయిపోయే వరకు మలేరియా అధికారులు, సిబ్బంది గ్రామాలలో విస్తృతంగా పర్యటించాలని, ప్రతి నెల ఏడవ తేదీ నుండి 17వ తేదీ వరకు ప్రతి గ్రామంలో రాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించి, దోమలు ప్రబలకుండా జాగ్రత్తలు వహించాలని, గ్రామాలలో ఇంటింటికి తిరిగి ప్రజలకు శుభ్రత గురించి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఆశా కార్యకర్తలు, మలేరియా సిబ్బంది కలిసి మంగళవారం, శుక్రవారం తప్పనిసరిగా డ్రై డే, ఫ్రైడే పాటించాలని, ఏదైనా గ్రామంలో మలేరియా కేసులు వచ్చినట్లు నిర్ధారణ అయితే ఆ గ్రామంలో ప్రత్యేకమైన మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో మలేరియా కేసులు పాజిటివ్ అని తేలితే వారికి తప్పనిసరిగా వైద్య చికిత్సలు చేసి సరిపడా మందులు అందజేయాలని అన్నారు. 15 రోజులకు ఒకసారి ప్రతి పాఠశాల, వసతి గృహాలలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి విద్యార్థినీ, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని వారికి సుచి శుభ్రత గురించి అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ చైతన్య, మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ స్పందన, టీబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ పుల్లారెడ్డి, ఎపిడ మీయాలజిస్ట్ ఇమ్మానియేల్, హెచ్ ఇ ఓ లింగా నాయక్, డిపి ఎం ఓ పాయం శ్రీనివాస్, హెచ్ఇఓ గోంది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి అందుబాటులో బ్లడ్ బ్యాంకులు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29 ః

భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఇప్పటివరకు జిల్లా హెడ్‌క్వార్టరైన కొత్తగూడెంతో పాటు భద్రాచలంలో మాత్రమే బ్లెడ్ బ్యాంకులు అందుబాటులో ఉండగా నేటి నుంచి జిల్లా పరిధిలోని మణుగూరు. అశ్వారావుపేట ఏరియా ఆస్పత్రుల్లో కూడా బ్లెడ్ బ్యాంకు సేవలు అందుబాటులోకి రానున్నాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం జిల్లా పబ్లిక్ రిలేషన్ కార్యాలయం నుంచి వెలువడిన ఈ ప్రకటనలో స్థానిక ఎమ్మెల్యేల ప్రత్యేక చొరవతో డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రవిబాబు ప్రతిపాదనలతో కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఈ మేరకు ఆదేశాలు జారీచేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత ఆస్పత్రులకు లైసెన్సులు కూడా మంజూరుచేశారు. రానున్న అతికొద్ది కాలంలో ఇల్లందు ఏరియా ఆస్పత్రిలో సైతం ఈ బ్లెడ్ బ్యాంకు సేవలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. గర్భినీ స్త్రీలు సికిల్‌సెల్, అనేమియా, తలసేమియా ఇతర రక్తహీనతతో ప్రతినెలా రక్త మార్పిడి చేయించుకోవాల్సిన రోగులతో పాటు రోడ్డు ప్రమాద సంఘటనల్లో రక్తం కోసం జిల్లాలోని మణుగూరు, అశ్వారావుపేట, ఇల్లందు నుంచి రక్తం కోసం కొత్తగూడెం, భద్రాచలం, సత్తుపల్లి, పాల్వంచ వెల్లవలసి ఉందని, ఈ




సమస్య నివారణ కోసం ప్రస్తుతం అశ్వారావుపేట, మణుగూరు ఏరియా ఆస్పత్రుల్లో ఈ కేంద్రాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. గోల్డెన్‌హవర్ ఎమర్జెన్సీ కేసుల్లో రోగి ప్రాణాలు కాపాడడానికి ఈ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటాయని డీసీహెచ్‌ఎస్ రవిబాబు తెలిపినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. 2023లోనే ఇల్లందు, మణుగూరు, అశ్వారావుపేట ఆస్పత్రులకు ఈ కేంద్రాలు మంజూరైనప్పటికీ సాంకేతిక సమస్యలవల్ల ప్రారంభానికి నోచుకోలేదని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా సమస్య తెలుసుకున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక చొరవతో డ్రగ్ ఇన్స్‌పెక్టర్‌శాఖకు ఆదేశాలు అందాయని తెలిపారు.




# నేడు డయల్‌యువర్ డీఎం

## - మణుగూరు ఆర్టీసీ డిపోమేనేజర్ కె.శ్యాంసుందర్

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29 ః



నేడు మణుగూరు ఆర్టీసీడిపో ఆధ్వర్యంలో డయల్‌యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంగళవారం డిపోమేనేజర్ కె.శ్యాంసుందర్ తెలిపారు. బుధవారం సాయంత్రం 3గంటల నుంచి 4గంటల వరకు మణుగూరు ఆర్టీసీ డిపోపరిధిలో గల మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండలాల ప్రజలు డయల్‌యువర్ డీఎం కార్యక్రమంలో పాల్గొని సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. డయల్‌యువర్ డీఎం కార్యక్రమంలో భాగంగా 9959225963 నెంబరుకు ఫోన్‌చేయాలని డిపోమేనేజర్ తెలిపారు.

# చరిత్ర సృష్టించిన మణుగూరు బైకర్

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29 ః






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రాంతానికి చెందిని డేనియల్ వెస్లీ ఒ బైకర్‌గా విశ్వాసంతో సాగించిన బైక్ ట్రిప్‌తో చరిత్ర సృష్టించారు. సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న డి.జాన్‌వెస్లీ కుమారుడు డేనియల్ వెస్లీ బైక్‌రైడింగ్‌పై ఎన్నో రికార్డులు సృష్టించాడు. బైకర్‌గా ట్రిప్ ప్రారంభించిన డేనియల్ విభిన్నలక్ష్యాలతో భారతదేశంలో అద్భుతమైన ప్రయాణం సాగించారు. దేశసరిహద్దులైన లే, లద్దాక్ ప్రాంతాల్లో అత్యంత క్లిష్టమైన మార్గాలను ఎంచుకొని ప్రయాణం చేయడం ద్వారా దేశంలోనే అత్యంత ఎత్తైన మోటారబుల్ పాస్ అయినటువంటి ఉమ్లింగ్, లాపాస్, ఖార్దుంగ్‌లాపాస్, ఛాంగ్‌లాపాస్ ప్రాంతాలను చేరుకున్న డేనియల్‌వెస్లీ భారత్–పాకిస్తాన్ సరిహద్దు గ్రామం థాంగ్, భారత్–చైనా సరిహద్దుల్లో ఉన్న డెన్‌చాక్ పాంతంవరకు బైక్‌రైడ్ ద్వారా చారిత్రాత్మక ప్రయాణాన్ని సాగించారు. మీరు మీమీద నమ్మకం ఉంచుకుంటే ఏదీ అసాధ్యం కాదు అన్న సందేశాన్ని ఈ ప్రయాణం ద్వారా భారతయువతకు అందించారు. తక్కువ ఆక్సిజన్‌స్థాయిలు తీవ్రమైన చలి, ప్రమాదకరమైన మార్గాలు ఎదుర్కొంటూ డేనియల్‌వెస్లీ గట్టి సంకల్పబలంతో ఈ విజయాన్ని సాధించారు. డేనియల్ సాగించిన ఈ సాహసోపేతమైన ప్రయాణం నేటి యువతకు గొప్ప ప్రేరణగా నిలుస్తుంది. "తనను తాను నమ్ముకున్నప్పుడు ఏదైనా సాధ్యమేనని" ఈ ప్రయాణం ద్వారా బైకర్ డేనియల్ నిరూపించారు. సరదాగా చేసిన బైక్‌ట్రిప్‌గా కాకుండా అచంచల విశ్వాసం, ఆత్మస్థైర్యంతో డేనియల్ ఒ చారిత్రాత్మక విజయయాత్రను సాగించడంపట్ల మణుగూరు ప్రాంత సింగరేణీయులు, పట్టణ ప్రజలు ఆయనకు అభినందనలు తెలుపుతున్నారు.

# అండర్‌గ్రౌండ్ టెక్నీషియన్లుకు పదోన్నతిపత్రాలు అందజేయాలి

## - మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో అండర్‌గ్రౌండ్ టెక్నీషియన్లకు పదోన్నతిపత్రాలు అందజేయాలని ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కొండాపురం అండర్‌గ్రౌండ్‌మైన్ కార్మికులతో ఖాళీలను యాజమాన్యం భర్తీచేయాలని, వెంటనే పదోన్నతిపత్రాలు అందజేయాలని, ఇందుకు ఏరియా అధికారులు ప్రత్యేకచొరవ చూపాలని ఆయన కోరారు.

# ఘనంగా సింగరేణి సీఅండ్‌ఎండీ బలరాం జన్మదిన వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 29 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కోల్‌మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ (సీఎంవోఏఐ) రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం సింగరేణి సీఅండ్‌ఎండీ ఎన్.బలరాం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఏరియా ఆస్పత్రిలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. తొలుత ఏరియా జీఎం దుర్గం రామచందర్ కేక్ కట్‌చేసి అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసాచారి, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, మణుగూరుఓసీ పీవో చంద్రశేఖర్, కేపీయూజీ పీవో వీరభద్రరావు, ఏఎస్‌వో వెంకటరామారావు, ఏజీఎం(ఐఈడీ) సీహెచ్.రాంబాబు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, సీఎంవోఏఐ



జనరల్‌సెక్రెటరీ మదన్‌నాయక్, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, డీవైసీఎంవో జోతీర్మయి, డాక్టర్ శేషగిరిరావు, డాక్టర్ సురేష్, డాక్టర్ రమణయ్య, డాక్టర్ ఇన్నయ్య, డీజీఎం(సివిల్) జి.శివప్రసాద్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, సేఫ్టీ ఆఫీసర్ లింగబాబు, వెల్ఫేర్ ఆఫీసర్ వంశీ, డాక్టర్ శ్రీరాజ్‌కుమార్, నరేష్, భరోసా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎండీ అమీనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## - సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో..

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం సింగరేణి సీఅండ్‌ఎండీ ఎన్.బలరాం జన్మదిన వేడుకలను పురస్కరించుకొని అశ్వాపురం జగ్గారం గ్రామంలోని ఆరీఫాఅండ్‌రోష్నీ వృద్ధాశ్రమానికి బియ్యం అందజేసి సహపంక్తి భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ నాసర్‌పాష, జమీలా, హుమయూన్, షేక్‌రవూఫ్, షాకీరా, ఆంగోత్ మంగీలాల్, కర్నె బాబురావు, శివరామకృష్ణ, షహనాజ్, మెహరాజ్, జగన్మోహన్‌రెడ్డి, సుహాసినీదేవి, చంద్రకళ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# జాగ్రత్తలు తప్పనిసరి పాటించండి

## - అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి

అశ్వాపురం (ప్రభాతవార్త) :

ప్రమాదాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి ఆటోల్లో ట్రాక్టర్లలో కూలి పనులకు వెళ్లి వస్తున్న మహిళలకు పురుషులకు జాగ్రత్తలు పాటించాలని ప్రమాదాలు చెప్పి రావని రోడ్లపై ప్రయాణం చేసేటప్పుడు ఎవరికి వారు భద్రత నియమాలు పాటించాలని ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రశాంతతను పరిరక్షించడం ప్రతిఒక్కరూ బాధ్యతగా భావించాలని సిఐ అశోక్ రెడ్డి అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత, ప్రశాంతతకు భంగం కలిగిన అనంతరం చర్యలు తీసుకోవడం కన్నా, ముందుగా జాగ్రత్తలు పాటించి అప్రమత్తతో నష్ట నివారణ చేయవచ్చునన్నారు. ప్రజలను, ప్రశాంతతను పరిరక్షించడం, బాధితులకు న్యాయం చేయడం పోలీస్ శాఖ ప్రధాన కర్తవ్యం అని, పోలీస్ శాఖకు నిరంతర ప్రజా సహకారం, కలిగించటమే మా బాధ్యత అని అన్నారు.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పాటించాలని సూచించారు ఈ.. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వాహన తనిఖీలలో పోలీస్ అధికారులు

పినపాక,ప్రభాతవార్త జూలై 29:

మావోయిస్టు వారోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఇ బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ ఐ సురేష్ సోమవారం వాహన తనిఖీలను విస్తృతంగా నిర్వహించారు. మావోయిస్టు వారోత్సవాల నేపద్యంలో ఎటువంటి అసాంఘిక చర్యలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మండల పరిధిలో పలుచోట్లా ఎస్ ఐ సురేష్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలను విస్తృతంగా చేపట్టారు. తనిఖీలలో వాహనదారుల దగ్గర ఐ డి కార్డ్స్ లను, వాహనాలలో తరలించే లగేజీ బ్యాగ్ లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎస్ఐ



సురేష్ స్పెషల్ పార్టీ,టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరుకలవాడలో సమస్యలు పరిష్కరించాలి: సిపిఎం



ఇల్లందు టౌన్, జూలై 29, ప్రభాతవార్త: పట్టణంలోని 19, 20వ, వార్డులలో నీ ఎరకలవాడలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నాయకులు ఎరుకల వాడను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం బుగ్గ వాగు పొంగితే ఇళ్లల్లోకి నీరు చేరి మునుగుతున్నాయని అన్నారు. అనేకసార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ పైప్ లైన్ వేసిన కానీ మంచినీరు రావడంలేదని అన్నారు. రైల్వే ప్రాంతంలో ఉందనే నెపంతో ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేయడం లేదన్నారు. ఈ విధంగా ఎరుకలవాడలో తిష్ట వేసిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ రావు, బోస్, రాము, మాధవి, సురేష్, తదితరులు ఉన్నారు.

# సీఐ కలిసిన టిడిపి బృందం



ఇల్లందు, అర్బన్, జులై 29, ప్రభాతవార్త : ఇల్లందు సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాటిపాముల సురేష్ ను టిడిపి నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి బొకేన్ అందజేశారు. సీఐ ని కలిసిన వారిలో టిడిపి ఇల్లందు మండల కమిటీ, ఇల్లందు టిడిపి మండలం అధ్యక్షులు పుట్టా ఉపేందర్ యాదవ్ క్లింట్ రోచ్ నూతలపాటి వెంకటేశ్వర్లు తొలెం వెంకటస్వామి గుళ్ళ మొగిలి ఉన్నం భాస్కర్ తదితరులు వున్నారు.

# లింగన్న వర్ధంతి సభలను గ్రామ గ్రామాన నిర్వహించాలి

**- సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ**



గుండాల జులై 29 ప్రభాతవార్త : సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకులు, అజ్ఞాత దళ నేత కామ్రేడ్ పునెం లింగన్నను ది 31.07.2019న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం రోళ్లగడ్డ వద్ద ఎన్కౌంటర్ పేరుతో నాటి కేసీఆర్ ప్రభుత్వం హత్య చేసిందని మండల కార్యదర్శి నరేష్ ఆరోపించారు. స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంగళవారం ఆయన పాల్గొని మాట్లాడుతూ లింగన్న అమరుడై ఆరు సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా 6వ వర్ధంతి సభలను గ్రామ గ్రామాన విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. లింగన్న ప్రతినిత్యం ప్రజా పోరాటాలతో పాలక ప్రభుత్వాలపై అలుపెరుగని పోరాటాలతో ముందుకు సాగాడని ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండాల మాజీ సర్పంచ్ కోమరం సీతారాములు, పర్శక రవి, యాసారపు వెంకన్న, గడ్డం లాలయ్య, ఇసం కృష్ణన్న, ఈసం మంగన్న, బానోతు లాలు, మానాల ఉపేందర్, కల్తీనరసింహారావు, బుర్కా వెంకన్న, తాటి రమేష్, కుంజ నగేష్, దుగ్గి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ముందు పెట్టుకున్న వస్తువు సామాగ్రి

**- పోటా పోటీగా దుకాణాల ముందు వస్తువులు...**

**- ఎవరు అడుగుతారు రండి అంటూ సవాల్**

**- మున్సిపాలిటీ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలి**





ఇల్లందు, అర్బన్, జులై 29, ప్రభాతవార్త : ఆమ్ బజార్ లోని దుకాణదారులు పోటాపోటీగా వారి దుకాణాల్లో అమ్మేటువంటి వస్తు సామాగ్రిని ఫుట్పాత్ డ్రైనేజీలు దాటి మరి బయటపెడుతున్నారు. ఇది ఏంటి అని ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడటం ఇబ్బందులకు గురి చేయడం వంటి విచ్చేస్తున్నట్లు ప్రజలు ఇతర దుకాణదారాలు వాపుతున్నారు. ఇల్లందు పట్టణంలో ప్రధాన వ్యాపార కూడలి అయిన ఆమ్ బజార్లో రోడ్డు వెడల్పు చేసిన కూడా ఇంకా వ్యాపారస్తులు రోడ్లు పైకి, డ్రైనేజీలపైనే పూర్తిగానే సామాన్లు పెట్టుకొని వ్యాపారం నిర్వహిస్తున్నారు.. ఉదయం 9 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు హైదరాబాదులోని సుల్తాన్ బజార్ ను మురిపించే విధంగా చుట్టుపక్కల గ్రామస్తులు ద్విచక్ర వాహనాలపై, కాలినడకన వచ్చి వారికి కావాల్సిన వస్తువులు కొనుక్కొని వెళుతుంటారు. ఈ క్రమంలో గత ఐదు సంవత్సరాల క్రితం ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆనాటి మున్సిపల్ కౌన్సిల్ రోడ్డును అడ్డంకిగా ఉన్న అనేక అడ్డంకులను తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేశారు, కానీ పలువురు వ్యాపారస్తులు రోజు లారీ సరిపడా సామాన్లు పూర్తిగా బయటికి మున్సిపల్ డ్రైనేజీ మీదనే పెట్టి వ్యాపారం నిర్వహిస్తూ ప్రజలకు ఇబ్బందికరంగా మారారు.. అంతేకాకుండా వారి పక్కనే ఉన్న ఇంటి యజమానులకు పూర్తిగా అడ్డంగా మానసిక వేదన గురి చేస్తున్నారు.. మంగళవారం ఆమ్ బజార్లో నూతనంగా వెలిసిన పూజా సామాగ్రి దుకాణం యజమానురాలు పక్కన ఉన్న యజమాని సామాను కొద్దిగా లోన పెట్టుకోమని అడగగా, ఇంతే ఉంటే ఎవరికైనా చెప్పుకోండి దిక్కున చోట చెప్పుకోండి అని బెదిరింపులకు గురి చేశారు.. అడ్డంకిగా ఉన్న సామాన్లు తొలగించాలని కోరుతున్నారు. నిత్యం అనేక పనులతోని ఈ బజారులోకి వచ్చేటువంటి వాహనాలకు ప్రజలకు ఇబ్బందులు కలవకుండా ఇటు మున్సిపల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల బాలురు కళాశాల్లో స్పాట్ అడ్మిషన్లకు అవకాశం



అన్నపురెడ్డిపల్లి, జులై29(ప్రభాతవార్త): అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలురు కళాశాల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ టి బాలరాజు మంగళవారం తెలియజేశారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసి,ఎంపీసీ గ్రూపుల్లో ఖాళీ సీట్లు భర్తీకి జులై 31వ తేదీన స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ ఉదయం తొమ్మిది గంటలు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు రెగ్యులర్గా పాసైనా విద్యా ధ్రువీకరణ పత్రాలుతో పాటు మూడు జిరాక్స్ సెట్లు,రెండు పాస్ ఫోటోలుతో అడ్మిషన్లకు హాజరు కావాలని. మెరిట్ లిస్ట్ ప్రకారం విద్యార్థులను ఎంపికచేసి అదే రోజు ప్రకటిస్తామని తెలియజేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలకు కోరారు.

# ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# ప్రభుత్వ వైద్యం పట్ల పాలకుల నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

**- పీఓడబ్ల్యూ రాష్ట్ర మాజీ కార్యదర్శి చంద్ర అరుణ**

**- గుండాల ప్రభుత్వ ఆసుపత్రినీ 30 పడకలకు పెంచాలి**

**- పివైఎల్ రాష్ట్ర నాయకులు పూనెం మంగయ్య**

గుండాల జులై 29 ప్రభాతవార్త:




దేశ పౌరులందరికీ ఉచితంగా వైద్యం అందిస్తామని అధికారంలోకి వచ్చిన పాలకులు నేడు పేద ,మధ్యతరగతి ప్రజలకు వైద్యం అందించడంలో విఫలమవుతున్నారని పి ఓ డబ్ల్యు రాష్ట్ర మాజీ కార్యదర్శి చంద్ర అరుణ అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా, సరిపడా మందులు సరఫరా చేయకుండా అసౌకర్యాలకు నిలయంగా ప్రభుత్వ ఆసుపత్రులను మార్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పి.వో. డబ్ల్యూ.పివైఎల్, పిడిఎస్యు ప్రతినిధి బృందం మంగళవారం గుండాల ప్రభుత్వ ఆసుపత్రినీ సందర్శించి రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు రాష్ట్ర మాజీ కార్యదర్శి చంద్ర అరుణ, పి వై ఎల్ రాష్ట్ర నాయకులు పూనెం మంగయ్య లు మాట్లాడుతూ గుండాల ప్రభుత్వ ఆసుపత్రను 30 పడకలకు పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుండాల ఆసుపత్రిలో కరెంట్ సౌకర్యం సరిగా లేదని, వాటర్ ట్యాంక్ లీకేజీ కావడంతో నీటి కొరత ఉందని, హాస్పటల్ బిల్డింగ్ కు కిటికీలు, తలుపులు దెబ్బతిని అసౌకర్యంగా ఉందని వారన్నారు. ఈ పీహెచ్సీకి 60 గ్రామాల నుండి రోగులు వైద్యం చేయించుకోవడానికి వస్తుంటారని వారికి ఆసుపత్రి సరిపోవటం లేదని దీనిని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని వారన్నారు. అలాగే గుండాల హాస్పిటల్ నందు ప్రతినెల 15 నుంచి 20 ప్రసవాలు జరుగుతున్న గైనకాలజిస్ట్ మహిళా డాక్టర్ లేకపోవడం దుర్మార్గం అన్నారు. ఈ సమస్యలపై జిల్లా వైద్యాధికారిని కలిసి రిప్రజెంట్ చేస్తామని వారన్నారు. రీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాలను పర్యవేక్షించాలని , సీజనల్ గా వచ్చే వ్యాధులను నివారించే చర్యలు చేపట్టాలనివారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు వై సావిత్రి, జిల్లా నాయకురాలు కోరం ముత్తక్క, పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోతు నరేందర్, పి వై ఎల్ ఇల్లందు డివిజన్ కార్యదర్శి సనప కుమార్, గుండాల మండల అధ్యక్షులు పూకె శ్రావణ్, పి ఓ డబ్ల్యు పి వై ఎల్ మండల నాయకులు ఈసం విజయ, వి.అరుణ, ఈసం ప్రభాకర్ కుంజా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ వర్కర్‌కు ఆర్థిక సహాయం..

ఇల్లందు అర్బన్, జూలై 29, ప్రభాతవార్త:



ఇల్లందు ఆర్టీసీ డిపోలో స్వీపర్ గా పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ వర్కర్ గ పనిచేస్తున్న కల్తీ రుక్మిణికి సిఐటియు ఆధ్వర్యంలో రూ.6,500 నగదు ఆర్థిక సహాయం చేశారు. కల్తీ రుక్మిణి మధ్యకాలంలో గుండెపోటుతో అనారోగ్యం పాలై ఇంటి వద్ద ఉంటున్నది. నెలకు సరిపడా కిరాణా సరుకులు, బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ నబీ, వెంకటేశ్వర్లు, అంజి, వేమూరి నాగరాజు, నసీరుద్దీన్, పూనెం సురేష్, రమాదేవి తదితరులు ఉన్నారు.

# నానో యూకియా, నానో డిఏపిపై క్షేత్రస్థాయి అవగాహన



అశ్వారావుపేట రూరల్, జ్యూలై 29 (ప్రభాతవార్త):

నానో యూరియా నానో డిఏపిలపై రైతులకు మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఏ రవికుమార్ మాట్లాడుతూ నానో యూరియా నానో టెక్నాలజీ ఉపయోగించి ఉత్పత్తి చేస్తారని ఇవి చాలా చిన్నగా ఉంటాయన్నారు. యూరియాను సాధారణంగా నేలకు అందిస్తామని అయితే నానో యూరియా పంట ఆకులపై పిచికారీ చేస్తారన్నారు. యూరియాలో ఉన్న నత్రజనితో నష్టం జరుగుతుందని నీటితో కలిగిన నత్రజని వివిధ నీటి వనరుల్లో కలిసిపోయి భూగర్భజలాలు కాలుష్యమోతాయన్నారు. వీటిని నివారించేందుకు వచ్చిందే నానో యూరియా అని దీనిని నిల్వ, రవాణా చేయడం సులభమన్నారు. కాలుష్యాన్ని అధికమించవచ్చుని, సస్యరక్షణ మందులతో కలిపి వాడచ్చునని అన్నారు. అదే విధంగా పంట వేసిన 30రోజుల తర్వాత ఒకదఫా, 45రోజుల తర్వాత మరోమారు పిచికారీ చేయాలన్నారు. సూర్యరశ్మి తీవ్రత తక్కువగా ఉన్న ఉదయం లేదా సాయంత్రం వేళ నానో యూరియా పిచికారీ చేయాలని క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం సొసైటీ చైర్మన్ నిర్మల పుల్లారావు, మండల వ్యవసాయ అదికారి పి శివ రామ ప్రసాద్, ఎఇఓ షాకీరాభాను, రవీంద్రరావు, సిఇఓ అరుణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులను

- సెక్రటేరియేట్‌లో అధికారులకు అందజేసిన ఎమ్మెల్యే

అశ్వారావుపేట రూరల్, జ్యూలై 29 (ప్రభాతవార్త):



ముఖ్యమంత్రి సహాయ నిధి( సిఎంఆర్ఎఫ్) కోసం అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించి ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సంబంధిత అధికారులకు అందజేశారు. మంగళవారం హైదరాబాద్ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే జారె నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన పలువురు పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీచేసుకున్న 125 దరఖాస్తులను ఎమ్మెల్యేకు అందజేయగా ఆయన హైదరాబాద్ సెక్రటేరియేట్‌లో సంబంధిత అధికారులకు అదజేశారు.

# క్రికెట్ టోర్నమెంట్ ఆహ్వానం

దమ్మపేట, జ్యూలై 29 (ప్రభాతవార్త):



దమ్మపేట మండల ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల స్థాయి ఫోటో గ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ పాల్గొనే ఫోటోగ్రాఫర్స్ క్రికెట్ టోర్నమెంట్ 2025 ఆహ్వాన పత్రికను పలువురికి అందజేశారు. ఈ మేరకు మంగళవారం నిర్వాహకుల నుంచి తెలంగాణ ఉద్యమ నాయకులు, ఉత్తమ సేవారత్న అవార్డు గ్రహీత, దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముళ్లపూడి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ మడకం రాజేష్, తంగేళ్ల విశ్వనాథ్, ఆలమూరు కామేశ్వరరావు తదితరులు ఆహ్వానపత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఫోటో గ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# యూరియా డిఏపి కొరత లేకుండా చూడాలి

దమ్మపేట రూరల్ జూలై 29 (ప్రభాతవార్త :



ఖరీఫ్ సీజన్లో యూరియా ,డిఏపి కొరత లేకుండా చూడాలని అ ఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐ యు కె ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తాహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘ నాయకులు ఏఐయుకేఎస్ మండల కార్యదర్శి వీరబాబు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నాటి నుంచి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు , ఇతర శాఖ మంత్రులు, అధికారులు, యూరియా, డిఏపి ఎలాంటి కొరతలేదని రైతులకు పూర్తిస్థాయిలో సరఫరా చేస్తామని ప్రకటన ప్రకటనలు చేస్తున్నారు గాని క్షేత్రస్థాయిలో దీనికి భిన్నంగా ఉందని సహకార సంఘాలు, డిసి ఎంఎస్, కేంద్రాల వద్ద రైతులు తెల్లవారుజాము నుంచే క్యూ లైన్ లో బారులు తీరి గంటల తరబడి ఉన్న ఎకరానికి ఒక బస్తా లేదా రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. కనీసం ఎక్కడానికి నాలుగు బస్తాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేసిన ఇవ్వాల్సి న కోట ఇవ్వకుండా ఇబ్బందులు గురిచేస్తుందన్నారు. యూరియా కోట సాధించడానికి తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఐక్యంగా కలిసి పోరాడాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కుంజా పాపారావు, రాముడు, కేసరి వెంకటేష్ ,తాటి వెంకటేష్, గంగాధర నాగమణి ,నాగరాజు, పూనమ్ భవాని, కేసరి పోతురాజు, కేసరి బాలరాజు ,తంగేళ్ల మహేష్, ఎస్కే సైదులు, వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.




# పేట వైద్యశాలలో అందుబాటులో రక్త నిల్వ కేంద్రం

- ఆసుపత్రులకు అందిన అనుమతి పత్రాలు
- రక్తం కోసం దూరప్రాంతాలకు వెళ్లే దుస్థితి నుండి విముక్తి
- ఎమ్మెల్యేల సూచనలతో కృషిచేసిన జిల్లా కలెక్టర్, డిసిహెచ్ఎస్ రవిబాబు

అశ్వారావుపేట రూరల్, జ్యూలై 29 (ప్రభాతవార్త):



జిల్లాలో కేవలం కొత్తగూడెం భద్రాచలం లో మాత్రమే రక్త నిధి కేంద్రాలు ఉండగా ఇప్పుడు నూతనంగా అశ్వారావుపేట, మణుగూరు ఏరియా ఆసుపత్రులలో సైతం రక్త నిల్వ కేంద్రాల సేవలు అందుబాటులోకి రానున్నాయి. వాటికి సంబంధించిన అధికారిక అనుమతులు ఆయా ఆసుపత్రులకు లభించింది. అతి త్వరలో ఇల్లందు లో సైతం రక్త నిల్వ కేంద్రం సేవలు రానున్నవి. ప్రస్తుతం గర్భిణి, సికిల్ సెల్ ఎనిమియా, తలసేమియా ఇతర రక్త హీనత తో ప్రతి నెల రక్తం ఎక్కించుకునే వారికి, రోడ్డు ప్రమాదాలు వంటి సందర్భం లో రక్తం కోసం మణుగూరు, అశ్వారావుపేట ఇల్లందు నుండి సమీపంలో కొత్తగూడెం, భద్రాచలం, సత్తుపల్లి లేదా పాల్వంచ వెళ్ళవలసి ఉంటుంది. కానీ ఇప్పుడు అశ్వారావుపేట, మణుగూరు ఏరియా ఆసుపత్రుల లోనే రక్తం అందుబాటులో ఉంటుంది. తద్వారా ఎమర్జెన్సీ సమయంలో తక్షణ చికిత్స అందుతుంది. ప్రాణాపాయ స్థితి గా పరిగణించబడే (గోల్డెన్ హావర్) లో చికిత్స ఇచ్చి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుంది. 2023 లో మంజూరైన ఇల్లందు, మణుగూరు, అశ్వారావుపేట ఆసుపత్రుల రక్త నిల్వ కేంద్రాలు కొన్ని సాంకేతిక సమస్యలు తో ప్రారంభానికి నోచుకోలేదు. ఈ సమస్యని స్థానిక ప్రజాప్రతినిధులు అయిన జారె ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లరావుల ద్వారా తెలుసుకున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక చొరవ చూపి డ్రగ్ ఇన్స్పెక్టర్ కి ఆదేశాలు ఇవ్వగా మంగళవారం అనుమతి పత్రాలు మంజూరు అయ్యాయి.

# హైదరాబాద్‌లో ఎమ్మెల్యే జారె పర్యటన

- నిమ్స్ వైద్యశాలలో చికిత్సపొందుతున్న వారిని పరామర్శ
- అత్యవసర సర్జరీకోసం రూ.80వేల ఎల్‌ఓసి మంజూరు

దమ్మపేట, జ్యూలై 29 (ప్రభాతవార్త):

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం హైదరాబాద్‌లో పర్యటించి నిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న దమ్మపేట మండల వాసులను పరామర్శించారు. మందలపల్లి గ్రామానికి చెందిన పాలడుగుల శిరోమణికి అత్యవసర శస్త్రచికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్‌లో ఉచిత వైద్యం పొందేలా చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా రూ.80 వేల విలువైన ఎల్‌ఓసి చెక్కును బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే జారె అందజేశారు. అనంతరం అదే ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న



చంద్రుగొండ మండల కేంద్రానికి చెందిన కుక్కముడి కౌసల్య, తిప్పనపల్లి గ్రామానికి చెందిన రాజబోయిన అలివేలుని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందజేయాలని సంబంధిత డాక్టర్లకు ఎమ్మెల్యే సూచించారు.

# మణుగూరు,అశ్వారావుపేట ఆసుపత్రులలో అందుబాటులోకి రానున్న రక్త నిల్వ కేంద్రాలు...

- నేడు ఆయా ఆసుపత్రులకి అందిన అనుమతి పత్రాలు

కొత్తగూడెం, జూలై 29 – ప్రభాతవార్త:






రక్తం కోసం దూరప్రాంతాలకు వెళ్లే దుస్థితి నుండి విముక్తి స్థానిక శాసనసభ్యుల సూచన మేరకు ప్రత్యేక కృషి చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్,డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబుజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమన్వయంతో అనుమతులను సాధించిన వైద్య సిబ్బంది.జిల్లాలో కేవలం కొత్తగూడెం భద్రాచలంలో మాత్రమే రక్త నిధి కేంద్రాలు ఉండగా ఇప్పుడు నూతనంగా అశ్వారావుపేట ,మణుగూర్ ఏరియా ఆసుపత్రులలో సైతం రక్త నిల్వ కేంద్రాల సేవలు అందుబాటులోకి రానున్నాయి. వాటికి సంబంధించిన లైసెన్స్ కూడా ఆయా ఆసుపత్రులకు లభించింది. అతి త్వరలో ఎల్లందు లో సైతం రక్త నిల్వ కేంద్రం సేవలు రానున్నది.ప్రస్తుతం గర్భిణీ స్త్రీలు, సికిల్ సెల్ అనేమియా, తలసేమియా, ఇతర రక్త హీనతతో ప్రతి నెల రక్తం ఎక్కించుకోవాల్సిన వారికి,రోడ్డు ప్రమాదాలు వంటి సందర్భం లో రక్తం కోసం మణుగూరు, అశ్వరావుపేట ఎల్లందు నుండి సమీపంలో కొత్తగూడెం, భద్రాచలం, సత్తుపల్లి లేదా పాల్వంచ వెళ్ళవలసి ఉంటుంది. కానీ ఇప్పుడు అశ్వారావుపేట, మణుగూరు ఏరియా ఆసుపత్రుల లోనే రక్తం అందుబాటులో ఉంటుంది. తద్వారా ఎమర్జెన్సీ సమయంలో తక్షణ చికిత్స అందుతుంది. గోల్డెన్ హావర్ లో చికిత్స ఇచ్చి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుంది. 2023 లో మంజూరైన ఇల్లందు ,మణుగూరు,అశ్వారావుపేట ఆసుపత్రుల రక్త నిల్వ కేంద్రాలు కొన్ని సాంకేతిక సమస్యలు వల్ల ప్రారంభానికి నోచుకోలేదు. ఈ సమస్యని స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా తెలుసుకున్న జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ప్రత్యేక చొరవ చూపి డ్రగ్ ఇన్స్పెక్టర్‌కి ఆదేశాలివ్వగా అనుమతి పత్రాలు మంజూరు అయ్యాయి.

# ట్రాక్టర్ల హిల్స్‌లతో పాడవుతున్న కేతినేని థియేటర్ రోడ్డు..

తల్లాడ, జులై 29, ప్రభాతవార్త:



కోట్లాది రూపాయలతో నిర్మించిన రోడ్డు ట్రాక్టర్ల హిల్స్ లతో ధ్వంసం అయిపోతుంది. తల్లాడ కేతినేని థియేటర్ నుండి అన్నారుగూడెం వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల మేర తారు రోడ్డు నిర్మించారు. ఖరీఫ్ పంటలు సాగు చేస్తున్న రైతులు తమ పొలాలను దుక్కులు దున్నుకునేందుకు ట్రాక్టర్లతో పనులు చేయించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లు హిల్స్ లను రోడ్డుపై నడపకుండా వేరే ట్రాక్టర్ సహాయంతో తీసుకుపోవాల్సి ఉండగా అలా కాకుండా హిల్స్ లను రోడ్డుపై తీసుకెళ్తున్నారు. దీంతో కోట్లాది రూపాయలుతో నిర్మించిన రోడ్డు పాడవుతుంది. చట్ట ప్రకారం హిల్స్ లను రోడ్లపై నడిపితే జరిమానా కేసులు నమోదు చేస్తారన్న విషయం తెలిసి కూడా కొందరు అత్యుత్సాహంతో వాహనాలను నడుపుతున్నారు. హిల్స్ లతో వెళ్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని, ట్రాక్టర్లను సీజ్ చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## రైతులు పునరాలోచించుకోవాలి..

## - దగ్గుల శ్రీనివాసరెడ్డి



ఇటీవలనే రోడ్డు నిర్మాణం పూర్తయిందని, దీంతో రైతులు ట్రాక్టర్ల ద్వారా దుక్కులు దున్నే సమయంలో టైర్లకు రోడ్డుపై వెళుతున్న సమయంలో వీల్స్ బిగించి రోడ్డు దె బ్బతినకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వాలు ప్రజాధనంతోనే కోట్ల రూపాయలు వెచ్చించి, రోడ్ల నిర్మాణం చేపడితే రైతులమై ఉండిరోడ్డును నాశనం చేస్తే ఎలా అని ప్రశ్నించారు. భవిష్యత్తులోనైనా దుక్కులు దున్ని ట్రాక్టర్ రోడ్డుమీదకు వచ్చేటప్పుడు రోడ్లు దెబ్బతినకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటే ఇబ్బందులు ఉండవని శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు..

## - పట్టించుకోని నాయకులు, అధికారులు

వైరా జూలై 29 ప్రభాతవార్త:



వైరా మండల పరిధిలో ఇంటికి స్వచ్ఛమైన తాగు నీరు అందించాలనే లక్ష్యంతో గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసింది. కానీ తాగునీటి వృథాను అరికట్టడంలో అధికారుల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. వివరాల్లో వెళ్ళితే వైరా మున్సిపాలిటీలోని ట్రెండ్స్ గల్లీ లోని మిషన్ భగీరథ పథకంలో వేసిన తాగునీటి పైపు పగిలి సుమారు నెలలుగా వృధాగా నీరు పోతున్న కానీ అధికారులు పట్టీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. కానీ ఏఒక్క అధికారి, ప్రజాప్రతినిధులు సైతం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మిషన్ భగీరథ పథకం కింద ప్రతి ఇంటికి నల్లాలను బిగించిన నీరు రావడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ లీకేజీలను గుర్తించి, తాగు నీరు వృధా కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు బాబురావుకు నందిని విక్రమార్క శుభకాంక్షలు

కొణిజర్ల జులై 29 ప్రభాతవార్త :




ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన సీనియర్ జర్నలిస్ట్ ఆంధ్రప్రభ రిపోర్టర్ మోటపోతుల బాబురావుని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,సతీమణి,అమ్మ ఫౌండేషన్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ నేత మల్లు నందిని బట్టి విక్రమార్క దుస్సాల్వాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం ఖమ్మం పట్టణంలోని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో బాబురావుకు స్వీట్లు అందజేసి,నందిని విక్రమార్కఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగత 23 సంవత్సరాలుగా జర్నలిస్టుగా పనిచేస్తూ అందరితో కలివిడిగా ఉంటూ మాకు మంచి సన్నిహితులుగా సమాజంలో మంచి పేరు తెచ్చుకొని ముందుకు సాగుతున్నాడని ఇంకా గొప్ప స్థాయికి రావాలని వారు ఆకాంక్షించారు.సమాజంలో నాలుగో స్తంభమైన పత్రిక రంగంలో పనిచేస్తూ నీతి నిజాయితీతో నిబద్ధతతో పని చేస్తూ ఎన్నో జాతీయ అవార్డులు బాబురావు అందుకున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. మదర్ తెరిసా,డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డులు ప్రశంస పత్రాలు అందుకొని సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలతో పాటు జర్నలిస్టుగా ఉన్నతమైన టీయూడబ్ల్యూజే ఐజేయు సంఘంలో ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడంతమకెంతో సంతోషం కలిగిందని వారు తెలియజేశారు.రానున్న కాలంలో ఇంకా ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని ఆయురారోగ్యాలతోనిండు నూరేళ్లు జీవించాలని నందిని విక్రమార్క ఆకాంక్షించారు.వారితోపాటు ప్రముఖులు జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,రంగారెడ్డి పలువురు ప్రతినిధులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన టిడిపి రాష్ట్ర నాయకులు తోటకూరి శివ

## - కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

కామేపల్లి, జూలై 29 ప్రభాతవార్త:





కామేపల్లి మండలం జాస్తి పల్లి గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు తోటకూరి శివయ్య ఆ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు.రాష్ట్ర రాజధాని హైదరాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య,మాజీ ఎమ్మె ల్సీ పోట్ల నాగేశ్వరావు ల సమ క్షంలో తోటకూరి శివయ్య కాం గ్రెస్ పార్టీలో చేరారు.టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కండువా కప్పి శివయ్యను పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీ అభివృద్ధికి,ప్రభుత్వ ఫలాలను అర్హులైన వారికి అందించేందు కు, రాబోవు స్థానిక సంస్థల ఎ న్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలు పుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా తోటకూరి శివయ్య స్పష్టం చేశారు.తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కో రారు.అందరి సహకారం,కృషి వల్లనే లక్ష్యం సిద్ధిస్తుందని అ న్నారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్ల పుడి రాంబాబు,జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్,ఏపూరి మహేందర్ కుమార్ తదితరులు పాల్గొ న్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# రామచంద్రరావును సన్మానించిన బిజేపి నాయకులు

తల్లాడ, జులై 29, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించి తొలిసారి ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా తల్లాడ విచ్చేసిన రామచంద్రరావును బిజేపి మండల అధ్యక్షులు చల్లా నాగులు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక రోడ్ సెంటర్లో విగ్రహం వద్ద ఆగిన రామచంద్రరావును శాలువాతో సన్మానించారు. మాజీ ప్రధాని వాజ్‌పేయ్ విగ్రహం వద్ద బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెల్లూరు కోటేశ్వరరావు, తాంద్ర వినోదరావు, నంబూరు రామలింగేశ్వరరావు, ఈవీ రమేష్, రాయల రమేష్, పెరిక కిరణ్, పులి వెంకటేశ్వరరావు, మల్లేడి వెంకటేశ్వరరావు, యద్దనపూడి శ్రీనివాసరావు, గొల్లమందల నరేష్, చౌడా నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో లాలమ్మ మృతి

## - నివాళులర్పించిన కురుమ సంఘం నాయకులు



కొణిజర్ల జూలై 29 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కొణిజర్ల గ్రామానికి చెందిన కురుమ సంఘం మండల నాయకులు బండారు.రాధకృష్ణ మాతృమూర్తి బండారు లాలమ్మ(85) అనారోగ్యంతో మంగళవారం తెల్లవార జామున మృతి చెంద్నింది.అమే మృతి చెందిన విషయం తెలుసుకున్న జిల్లా కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నం మల్లేశం కురుమ,గొర్రెల కాపర్ల సహకార సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గూదే భద్రయ్య,కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల మధు మృతురాలి గ్రామానికి చేరుకొని ఆమె భౌతిక ఖాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతురాలికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సంఘం నాయకులు కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతురాలి మనవడు బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి హోదాలో వున్నారు. ప్రస్తుతం జిల్లా కోర్టులో అడ్వకేట్‌గా పనిచేస్తున్నారు. కురుమ సంఘం విధ్యాకమిటి జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్నారు. లాలమ్మ మృతికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకొని ఓదార్చారు. అమే ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ పలువురు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అచ్చన శ్రీను, సంఘం మండలాధ్యక్షులు బండారు రాంబాబు, నరసింహారావు, తుప్పతి శ్రీను, చింతల ఆదిరెడ్డి, కృష్ణ, సవళ్ల సత్యం, బిజెపి పార్టీ మందలాద్యాక్షులు తుప్పతి నరేష్, లింగయ్య తదితరులు నివాళులు అర్పించారు.






## సత్తుపల్లి, భద్రాచలం, నియోజకవర్గాల్లో పార్టీ అభివృద్ధిపై సమీక్షించిన ఎమ్మెల్యే

### - రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి, పార్టీ రాష్ట్ర చీఫ్ మహేష్ గౌడ్‌తో చర్చించిన ఎమ్మెల్యే

*సత్తుపల్లి జూలై 29 ప్రభాతవార్త :*

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో హైదరాబాదులోని హైదర్గూడా ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు మంగళవారం సమావేశమయ్యారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు సత్తుపల్లి నియోజకవర్గంలో మండల కమిటీలు, గ్రామ కమిటీలు, బూత్ కమిటీలుస్థాయి కమిటీల ఏర్పాటుపై, నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధిపై చర్చించడం జరిగింది. అలాగే ఇటీవలే భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా రాష్ట్ర అధిష్టానం ఏర్పాటు చేయడంతో ఆ నియోజకవర్గంలో ఇటీవల అక్కడ పార్టీపై చర్చించి సేకరించిన విషయాలను రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజనుకు, రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీఅధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్కు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు వివరించడం జరిగింది. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసహాయ సహకారాలతో,జిల్లా కు చెందిన మంత్రులైన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిల ప్రోత్సాహంతో సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ, కార్యక్రమాలు శరవేగంగా కొనసాగుతున్నాయని, అలాగే కాంగ్రెస్ పార్టీని కూడా గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమీక్ష లో వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకురాలు బేబీ స్వర్ణకుమారి, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.



## సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు హోమియో మందులు...

*సత్తుపల్లి జూలై 29 ప్రభాతవార్త :*

ప్రస్తుతం వర్షాకాలం సీజన్లో పిల్లలకు జలుబు దగ్గు జ్వరం లాంటి వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తగా సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో సత్తుపల్లి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా హోమియో మందులను పంపిణీ చేయడం జరిగింది. సత్తుపల్లి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూలు, సిద్ధారం యుపిఎస్ స్కూలు, గౌరి గూడెం పిఎస్ పాఠశాలలో, ఎస్టీ కాలనీ, సిద్ధారంలో శ్రీ సత్య సాయి సేవా సమితి బాధ్యులు తనూజ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా ఈ హోమియో మందులను మంగళవారం పంపిణీ చేయడం జరిగింది. సత్తుపల్లి కాంప్లెక్స్ చైర్మన్, హెడ్మాస్టర్ ఆర్ శైల కుమారి హోమియో మందులు పంపిణీ చేసిన సత్య సేవా సమితి వారికి ధన్యవాదాలు తెలిపారు.



## సింగరేణిలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి...

### - రాష్ట్ర బిజెపి చీఫ్‌ని సన్మానించిన నంబూరు బృందం...

*సత్తుపల్లి జూలై 29 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి కోల్ మైన్స్ అన్నిట్లో కన్నా అధికంగా బొగ్గు ఉత్పత్తి చేస్తున్న సత్తుపల్లి సింగరేణి లోని అర్హులైన పేదవారికి పార్టీలకు అతీతంగా స్థానికులకే ఉద్యోగాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావుకు ఖమ్మం బిజెపి పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు విజ్ఞప్తి చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్ర రావు పగ్గాలు చేపట్టిన తర్వాత తొలిసారిగా ఖమ్మం జిల్లా పర్యటనకు మంగళవారం తొలిసారిగా వచ్చిన సందర్భంగా నంబూరు రామలింగేశ్వర రావు సింగరేణి సాంప్రదాయాల పద్ధతితో టోపీ పారా తో సత్కరించారు. సత్తుపల్లి ప్రజలు హైదరాబాద్, విజయవాడ తదితర పట్టణాలకు చేరుకునే విధంగా రైలు సౌకర్యం కల్పించాలని బీజేపీ పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు బిజెపి చీఫ్ ను కోరారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరిలో అర్హులైన నిరుపేదలందరికీ పార్టీలకతీతంగా మంజూరు చేయాలని నంబూరి ఆయన దృష్టికి తీసుకువచ్చారు.కార్యక్రమంలో నాయకులు ఈవి రమేష్ జిల్లా కార్యదర్శులు నాయుడు రాఘవరావు సుదర్శన మిశ్రా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు మండల అధ్యక్షులు బానోత్ విజయ్ సాలి శివకృష్ణ గొల్ల ప్రభాకర్ రెడ్డి పాలకొల్లు శ్రీనివాస్ పరస రాంబాబు తదితరులు పాల్గొన్నారు..



## యూరియా కోసం రైతుల పడిగాపులు

*కల్లూరు, జూలై 29, ప్రభాతవార్త:*




కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు, కల్లూరు సొసైటీలలో పరిధిలో రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తూ ఇబ్బందులు పడుతూ ఎరువులను తీసుకెళ్తున్నారు. మంగళవారం ఉదయం 40,000 టన్నులు రెండు లారీలలో యూరియా రాగా వాటిని తెలుసుకున్న రైతులు ఉదయం ఏడు గంటలకల్లా సుమారుగా 5000 మంది రైతులు పడిగాపులు కాస్తూ ఇబ్బందులు పడుతూ ఎరువులను తీసుకెళ్లారు ఈ విషయం తెలుసుకున్న ఎస్సై డి హరిత తమ సిబ్బందితో వెళ్లి శాంతియుతంగా క్రమ పద్ధతిలో ఎరువులను దగ్గరుండి రైతులకు ఇబ్బందులు లేకుండా అందించారు. మొదటిసారిగా కూపన్లు రెండవసారి తంబు ఏర్పాటు చేసి ఉండటంతో క్రమేపి ఆలస్యం అవుతుందని రైతులు తెలుపుతున్నారు. కల్లూరు సొసైటీ పరిధిలోని 10 గ్రామాల రైతులు ఉదయానికల్లా చేరుకొని లైన్ లో నిలుచొని తీసుకెళ్లారు. అదే విధంగా చెన్నూరు సొసైటీ పరిధిలోని 10 గ్రామాలకు సంబంధించిన రైతులు ఉదయం ఏడు గంటలకల్లా చేరుకొని క్రమ పద్ధతిలో లైనులో నిలబడి సుమారు రెండు గంటల పాటు వేచి చూసి ఎరువులను తీసుకెళ్లారు పోలీస్ ఆధ్వర్యంలో ఎరువుల అమ్మకాలు ప్రశాంతంగా జరిగాయని ఎస్ఐ తెలిపారు. అంతకుముందు క్రమ పద్ధతిలో ఉన్న రైతులు కొంచెం తోపులాట జరగగా విషయం తెలుసుకున్న పోలీస్ వెళ్లి క్రమ పద్ధతిలో ఎరువుల అమ్మకాలను జరిపారు. ఈ విషయమై వ్యవసాయ శాఖ అధికారిని వివరణ కోరగా రైతులకు అవసరమైన యూరియాను అందిస్తామని ఎవరు ఎలాంటి ఇబ్బంది పడొద్దు అని అపోహ పడవద్దు అని వారు రైతులకు తెలిపారు.



## ఇందిరమ్మ ఇల్లు రావడం మా అదృష్టం

*కల్లూరు, జూలై 29, ప్రభాతవార్త:*



ఇందిరమ్మ ఇల్లు రావడం మా అదృష్టం అని కాంగ్రెస్ నాయకులు, తోటకూర శేషగిరిరావు తనయుడు రామకృష్ణ అన్నారు. కల్లూరు మండల పరిధిలోని తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేద వానికి గుడిసె, ఇందిరమ్మ ఇంటి పథకం, మా కుటుంబాలను వెలుగు నింపిందన్నారు.10 సంవత్సరాల పరిపాలనలో, మేము పడిన బాధలు కష్టాలు తీర్చే నాధుడే లేని సమయంలో, వేగు చుక్కలా, వచ్చినా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, మా గ్రామ పేద ప్రజల జీవితాలనే మార్చారన్నారు. మా గ్రామంలో ఉన్న రోడ్లను ఇందిరమ్మ కమిటీ ద్వారా మాకు గృహాలను నిర్మించి మాకు ఆదుకున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రాజులపాటి రామకృష్ణ, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నాయుడు గోపి, ఉపాధ్యక్షుడు మోదుగు అంజి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ బాలరాజ్, వార్డు సభ్యులు రాజులపాటి శ్రీను, రామిశెట్టి నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు తోటకూర రామకృష్ణ, మోదుగు నాగమణి వైఫ్ ఆఫ్ వెంకటేశ్వరరావు, దొబ్బల రామారావు, రామిశెట్టి రామకృష్ణ మొదలగువారు పాల్గొన్నారు.

## రైతన్నలు.. బారులుగా నిలబడకండి..

### - నీడలోకూర్చొని, కాలుమీద కాలు వేసుకొని కావాల్సినంత తీసుకెళ్లండి..

*కల్లూరు, జూలై 29, ప్రభాతవార్త:*



రైతన్నలు.. బారులుగా నిలబడకండి.. నీడలోకూర్చొని కాలుమీద కాలు వేసుకొని కావాల్సి నంత తీసుకెళ్లండి అని కల్లూరు మండలం ఎఎంసి చైర్మన్ భాగం నీరజా చౌదరి అన్నారు. సత్తుపల్లి నియోజక వర్గంలో యూరియా కొరకు ఎదురుచూస్తున్న రైతుల అవసర దృష్ట్యా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విన్నపం మేరకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి, పట్టుదలతో యుద్ధ ప్రాతిపదకన సత్తుపల్లి నియోజక వర్గంలో అన్ని మండలాలకు చేరుకున్న యూరియా నిలవలను, తెలుసుకొని కల్లూరు మండల సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి, రైతు సోదరులను నేరుగా కలుసుకొని అధికారులను వేగవంతం చేస్తున్నారు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా చౌదరి.




# సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ...

**- ఓపి చీటిపై ఔషధాలు రాసిన స్టాఫ్ నర్స్‌పై ఆగ్రహం.!**

తిరుమలాయపాలెం, జూలై 29 (ప్రభాతవార్త) :







తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలు గ్రామాల్లో ఇటీవల పలు డెంగ్యూ కేసులు నమోదు కావడంతో మంగళవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ చంద్రుతండా, మహమ్మదాపురం,సుబ్లేడు గ్రామాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నమోదు కాబడిన డెంగ్యూ బాధితుల వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ, డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో తప్పని సరిగా ప్రత్యేక హెల్త్ క్యాంప్ నిర్వహించాలని తెలిపారు.గ్రామాల్లో క్రమం తప్పకుండా పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో డీ వాటరింగ్,మురుగు కాలువలో టెమోఫాస్ ను స్ప్రే చేయాలని చెప్పారు.సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న తరుణంలో పంచాయితీ కార్యదర్శిలు,ఏఎన్ఎం,ఆశలు సమన్వయంతో పని చేసి గ్రామ పెద్దలను,యువతను అవగాహన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేలా భాగస్వామ్యం చేయాలని సూచించారు.ప్రతి ఏఎన్ఎం,ఆశ వర్కర్ వద్ద ర్యాపిడ్ టెస్ట్ కిట్టు అందుబాటులో ఉండాలని,ఎవరికైనా జ్వర తీవ్రత ఉంటే సిహెచ్ సి లేదా జిల్లా ఆసుపత్రికి తరలించాలని కోరారు.మాదిరిపురం గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న మౌళిక వసతులు,పిల్లల ఆరోగ్యం పై పరిశీలన చేశారు.పాఠశాలలో డ్రెయినేజీ సమస్య పరిష్కారం కోసం ఇంకుడు గుంతను మంజూరు చేయాలని ఎంపీడీఓ ను ఆదేశించారు.

**- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ..!**

సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ శ్రీజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ల్యాబ్,ఫార్మసీ గదులను పరిశీలించి స్టాక్ వివరాల పై ఆరా తీశారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు అర్హత లేని వైద్య సిబ్బంది రోగుల ఓపి చీటి పై ఔషధాలు రాయడం పై ఆమె మండి పడ్డారు.వైద్యాధికారిణి లేకుండా ఔషధాలు ఎలా రాస్తారని,రోగులకు ఏదైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని సిబ్బందిని నిలదీసి ఓపి చీటి ని చింపివేశారు. ర్యాపిడ్ టెస్ట్ కిట్ ల కొరత పై డిఎంహెచ్ఓ,సంబంధిత పిఓకి షోకాజ్ నోటీసులను మంజూరు చేశారు.వైద్య సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి టి.రాంబాబు,జిల్లా వైద్యాధికారి వి.సుబ్బారావు, యంపిడిఓ ఎస్ కె.సిలార్ సాహెబ్,యంపిఓ పి.సూర్యనారాయణ, వైద్యాధికారిణి డాక్టర్ వసుంధర, పంచాయతీ కార్యదర్శులు రాజ్ కుమార్,ప్రేమ్ నాయక్,సురేష్, ఫార్మసిస్ట్ లింగమూర్తి,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వరస్వామి దేవాలయం పాలక మండలి కమిటీ ఛైర్మన్‌గా శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం

నేలకొండపల్లి, జూలై 29 ప్రభాతవార్త :



నేలకొండపల్లి లోని శ్రీభీమేశ్వర స్వామి దేవాలయం పాలక మండలి కమిటీ నూతన ఛైర్మన్ గా ఐతనబోయిన శ్రీనివాసరావు, పాలక మండలి కమిటీ సభ్యులుగా పల్లపు నాగయ్య, మామిడి సురేందర్, శ్యామలేటి శీను, పగిడికత్తుల యామిని, జంగం వెంకటేశ్వర్లు, దేశబోయిన రామకృష్ణ, అర్చకులు తాటిపాముల లక్ష్మీనరసయ్య చేత దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మంగళవారం స్థానిక శ్రీభీమేశ్వర స్వామి దేవాలయం ఆవరణ నందు పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టి న శ్రీభీమేశ్వర స్వామి దేవాలయం పాలక మండలి కమిటీ వారు దేవాలయం అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం పాలక మండలి ఛైర్మన్ కనమర్లపూడి రమేష్, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, గుండా బ్రహ్మం, జెర్రిపోతుల సత్యనారాయణ, గూడవల్లి రామబ్రహ్మం, జెర్రిపోతుల అంజని, దోసపాటి చంద్రశేఖర్, బచ్చలకూరి నాగరాజు, మన్నే రవి, సుభాన్ మియా, ఆర్.బాబురెడ్డి, వాక శ్రీనాథ్, కడియాల నరేష్, మోర మల్లయ్య, కైలాసపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలి

**- రాష్ట్ర ఆయుష్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ బాబు వెల్లడి**

నేలకొండపల్లి, జూలై 29 ప్రభాతవార్త :





సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఆయుష్ డైరెక్టర్, ఉమ్మడి ఖమ్మం జిల్లాల సీజనల్ వ్యాధుల పరిశీలకులు డాక్టర్ శ్రీకాంత్ బాబు వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను రాష్ట్ర ఆయుష్ డైరెక్టర్, ఉమ్మడి ఖమ్మం జిల్లాల సీజనల్ వ్యాధుల పరిశీలకులు డాక్టర్ శ్రీకాంత్ బాబు ఆకస్మికంగా సందర్శించారు. హాస్పిటల్ ను ఆయన పరిశీలించారు. రోగుల వద్దకు వెళ్లి హాస్పిటల్లో అందుతున్న వైద్య సేవలు గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ లో జరుగుతున్న వివిధ పరీక్షల తీరును ఆయన పరిశీలించారు. రోజుకు ఎంత మందికి పరీక్షలు జరుగుతున్నాయని, ఎంత మంది రోగులు హాస్పిటల్ కి వస్తున్నారని ఆయన అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ లోని పలు రికార్డులను ఆయన పరిశీలించారు.అనంతరం, హాస్పిటల్ వైద్యులతో రివ్యూ సమావేశం ఆయన నిర్వహించారు. గ్రామాలలో ఎటువంటి వ్యాధులు వస్తున్నాయి, వాటి నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన వైద్యులతో చర్చించారు. వాటి నివారణ కోసం వైద్యులు తీసుకుంటున్న చర్యలు గురించి ఆయన ఆరా తీశారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి సరిపడ మందులు ఉన్నాయా లేదా అని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ బాబు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సి న చర్యల గురించి ఆయన ఆదేశాలు ఇచ్చారు. సీజనల్ వ్యాధులు గుర్తించి తక్షణమే వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. తొలుత ఇంటింటా సర్వే చేసి బాధితులను గుర్తించాలని చెప్పారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ప్రమీల, స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారులు డాక్టర్ మంగళ, డాక్టర్ కే.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




# రూ.8.87 కోట్లతో విద్యుత్ పనులు చేపట్టాం

**- విద్యుత్ శాఖ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసచారి వెల్లడి**

నేలకొండపల్లి, జూలై 29 ప్రభాతవార్త :



పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో రూ.8.87 కోట్లతో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు పనులు చేపట్టినట్లు విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) ఇనుగుర్తి శ్రీనివాసచారి వెల్లడించారు. మంగళవారం రాజేశ్వరపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న విద్యుత్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఈ శ్రీనివాసచారి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం లోని 11 విద్యుత్ సబ్ స్టేషన్ ల పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం మంత్రి శ్రీనివాసరెడ్డి నిధులు మంజూరు చేయించినట్లు ఆయన చెప్పారు. దీంతో గత 15 రోజులుగా పనులు యుద్ధ ప్రాతిపదిగా చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. 4200 విద్యుత్తు స్తంభాలను కొత్తగా ఏర్పాటు చేయటం, విద్యుత్ తీగలు ఇళ్ళ పై నుంచి వెళ్లడంతో వాటిని మార్చేందుకు 1545 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ప్రమాదకరంగా ఉన్న ఇళ్ల మీదగా వెళుతున్న విద్యుత్ లైన్స్ ను మార్చినట్లు ఆయన చెప్పారు. మరో వారంలో పనులు అన్నింటిని పూర్తి చేయనున్నట్లు ఆయన చెప్పారు. కొత్తగా ఇల్లు నిర్మించుకునే వారికి ప్రమాదకరంగా మారిన విద్యుత్తు లైనులను వేరొక చోటుకు మార్చేందుకు ఉపయోగపడుతున్నాయని ఆయన చెప్పారు. డివిజన్ లో విద్యుత్ అధికారులు, సిబ్బంది పని పూర్తి చేసేందుకు చాలా తీవ్రంగా కష్టపడుతున్నారని, వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ చింతమళ్ళ నాగేశ్వరరావు, ఏడీఈ కొక్యా నాయక్ , ఏఈలు కే.రామారావు, నారాయణరావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, వంగవీటి నాగేశ్వరరావు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో రేషన్ కార్డుల పంపిణీ

**- హాజరుకానున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు**

**నేలకొండపల్లి, జూలై 29 ప్రభాతవార్త :** ఈనెల 30వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు నందు మండలం లోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు విలేకరులతో ఆయన మాట్లాడారు. కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు శాఖమూరి రమేష్,, కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, రాయపూడి నవీన్, వంగవీటి నాగేశ్వరరావు, లక్కం ఏడుకొండలు,మైసా శంకర్ ,గుండా బ్రహ్మం, జెర్రిపోతుల అంజని తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ప్రమాణాలలో జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

**డ్యూటీ సమయంలో విధులకు సకాలంలో హాజరు కావాలి**

**ఆగస్టు 1 నుంచి ఆస్పత్రిలో పని చేసే ప్రతి సిబ్బందికి బయోమెట్రిక్ విధానం అమలు**

**ప్రతి ఫీవర్ కేసును వైద్య సిబ్బంది ఫాలో అప్ చేయాలి**

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**




ఖమ్మం, జూలై 29, ప్రభాత వార్త

వైద్య ప్రమాణాలలో ఖమ్మం జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి మంగళవారం వైద్య శాఖ అధికారులతో సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలపై సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..గత నెల రోజులలో క్షేత్ర స్థాయి తనిఖీల్లో ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న సిబ్బంది సేవల వినియోగం మరింత ఇంప్రూవ్ చేసుకోవాల్సిన అవసరం ఉన్నట్లు గమనించామని అన్నారు. ఆగస్టు 1 నుంచి ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేసే ప్రతి సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ లో నమోదు కావాలని, 3 రోజులలో సిబ్బంది రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డ్యూటీ సమయంలో గైర్హాజరు కావడం ఎట్టి పరిస్థితుల్లో సహించమని అన్నారు. వైద్యులు, సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రులకు సకాలంలో హాజరు కావాలని అన్నారు. వైద్య శాఖలో డిప్యూటేషన్ ఆసుపత్రి అవసరాల కోసం మాత్రమే ఉండాలని, వైద్యులు, సిబ్బంది సౌలభ్యం కోసం డిప్యూటేషన్ చేయడానికి వీలు లేదని, ప్రస్తుతం ఉన్న డిప్యూటేషన్ కేసులను కూడా రివ్యూ చేయాలని కలెక్టర్ డి.ఎం.హెచ్.ఓకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వైద్య అధికారులుగా ఆసుపత్రి పరిపాలన బాధ్యత కూడా పకడ్బందీగా పర్యవేక్షి ంచా లని కలెక్టర్ తెలిపారు. ఏ.ఎన్.ఎం పని తీరు, ఫీవర్ సర్వే, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ వంటి పలు అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ కోరారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంబంధించి రికార్డులను హెచ్.ఎం.ఐ.ఎస్ పోర్టల్ లో సకాలంలో నమోదు చేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ అధికారులు వారి పరిధిలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి కాకుండా చూడాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్ పరిధిలో అవసరమైన మేర వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి పరిధి లో లక్ష్యాలు నిర్దేశించుకొని నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు. డెంగ్యూ కేసులను తక్కువ చేసి చూపించే అవసరం లేదని, మనం ఎన్ని డెంగ్యూ కేసులు గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందిస్తే అంత బాగా పని చేసినట్లుగా పరిగణిస్తామని కలెక్టర్ తెలిపారు. ఔట్ పేషెంట్ వచ్చే ప్రతి ఫీవర్ కేసు రోగికు తప్పనిసరిగా డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. డెంగ్యూ నిర్ధారణ జరిగిన కేసులలో చికిత్స అందించడంతో పాటు పరిసర ప్రాంతాల పారిశుద్ధ్య పనులు జరిగేలా చూడాలని అన్నారు. డెంగ్యూ కేసులను రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని, రక్త కణాలు ఎలాఉంటున్నాయో పరిశీలించాలని అన్నారు. మన విధులలో చూపెట్టె చిన్న నిర్లక్ష్యం కారణంగా ఒక కుటుంబం సభ్యులను కోల్పోయే ప్రమాదం ఉంటుందని, అధికారులు సిబ్బంది అంతా అప్రమత్తతో విధులు నిర్వహించాలని అన్నారు. ఖమ్మం జనరల్ ఆసుపత్రికి అధికంగా రోగులు వస్తున్నారంటే క్షేత్ర స్థాయిలో పి.హెచ్.సి. పని తీరు సరిగ్గా ఉండటం లేదని అర్థం వస్తుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. వద్ద అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు 20 శాతం బఫర్ స్టాక్ తో అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. పి.హెచ్.సి. లలో మరమ్మత్తు గురైన సి.బి.పి, ఇతర యంత్రాలను వారం రోజులలో బాగు చేయాలని కలెక్టర్ బయో మెడికల్ ఇంజనీర్ ను ఆదేశించారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యపెంచేందుకు కృషి చేయాలని అన్నారు. జిల్లాలో ఒక పి.హెచ్.సి పరిధిలో అత్యధికంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగితే మరో చోట అధికంగా ప్రైవేటు ఆసుపత్రిలో ప్రసవాలు పెరుగుతున్నాయని, దీనికి గల కారణాలను కలెక్టర్ పి.హెచ్.సి. వారిగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం ఉంటే ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రిలోకి వెళ్లరని , ఆ నమ్మకం కలిగేలా మన పని తీరు ఉండాలని అన్నారు. ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ నుంచి ప్రసవం వరకు గర్భిణీ మహిళలను రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ లక్ష్యాలను 100 శాతం తప్పనిసరిగా చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి వైద్య అధికారి ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పై శ్రద్ధ పెట్టాలని, ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించాలని అన్నారు. స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లలో జీరో ప్రసవాలు జరగడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రసవాలు చేసేందుకు అవసరమైన అన్ని పరికరాలను, సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం తరుపున సహకారం అందిస్తామని అన్నారు. అధికంగా ప్రసవాలు జరిగే 5 పి.హెచ్.సి. లను ఎంపిక చేసి వాటిని 24 గంటల పి.హెచ్.సి. గా మార్చేందుకు ప్రపోజల్స్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రపంచంలో డయాబెటిస్ క్యాపిటల్ భారత దేశం ఉందని అన్నారు. ఎన్.సి.డి. సర్వే ను అధికారులు సీరియస్ గా పరిగణించాలని అన్నారు. ఎన్.సి.డి. సర్వే లో ముందుగానే మధుమేహం, బీపీ లను గుర్తిస్తేఅవసరమైన చికిత్స అందిస్తే క్రిటికల్ కేసులు తగ్గిపోతాయని అన్నారు. ప్రస్తుతం సబ్ సెంటర్ లో ప్రాథమికంగా టీబీ నిర్ధారణ పరీక్షలు జరగాలని అన్నారు. జిల్లాలో గుర్తించిన వల్నరబుల్ జనాభాకు వ్యాధి లక్షణాలు ఉంటే ఫైనల్ నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు. టిబి ముక్త్ భారత్ లక్ష్యం దిశగా పని చేయాలని అన్నారు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. ఆస్పత్రి వద్ద అందుబాటులో ఉన్న వ్యాధి నిర్ధారణ పరీక్షా కిట్లు, ఇంకా అవసరమైన కిట్ల వివరాలతో ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ల్యాబ్ టెక్నీషియన్లకు డిప్యూటేషన్ రద్దుచేసి ఒరిజినల్ పోస్టింగ్ ప్రదేశాలు పని చేసేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సి ఈ ఓ దీక్షా రైనా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జెడ్పీ డిప్యూటీ సి ఈ ఓ నాగపద్మజ, ఆసుపత్రి సూపరింటెండెంట్ లు, సంబంధిత వైద్య అధికారులు పాల్గొన్నారు.

## రేపు 31న జాబ్ మేళా

**జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

**ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ**

ఖమ్మం, విద్యా విభాగం జూలై 29, ప్రభాతవార్త

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు జూలై 31న గురువారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓయాసిస్ ఫర్టిలిటి కంపెనీ, హైదరాబాద్ లో ఒక ఫ్లోర్ కోఆర్డినేటర్ పోస్ట్, అర్ట్ కోఆర్డినేటర్ ఒక పోస్ట్, పేషెంట్ రిలేషన్ ఎగ్జిక్యూటివ్ 2 పోస్ట్ లు (మహిళలు), బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ (మేల్ ) 2 పోస్ట్ లు, అడ్మిన్ ఎగ్జిక్యూటివ్ (మేల్) ఒక పోస్ట్, ఒక పేషెంట్ కౌన్సిలర్ (మహిళలు) ఏదైనా డిగ్రీ విద్యార్హతతో, 2 స్టాఫ్ నర్స్ పోస్టులు ఏ.ఎన్.ఎం, జి.ఎన్.ఎం, బి.ఎస్సి నర్సింగ్ విద్యార్హతతో, 2 ఫార్మాసిస్టు పోస్ట్ లు డిప్లొమా లేదా డిగ్రీ ఇన్ ఫార్మసీ విద్యార్హత ఉండాలని అన్నారు. ఎంపికైన వారికి వేతనం 25 వేల నుండి 30 వేల వరకు ఉంటుందని అన్నారు. మధుకాన్ షుగర్, పవర్ ఇండస్ట్రీలో ట్రైనీ అసిస్టెంట్ (బి.ఏ/ బికాం), ట్రైనీ ( ఐటిఐ ఫిట్టర్), ట్రైనీ కెమిస్ట్ (బి.ఎస్సి కెమిస్ట్రీ), జిఈటి (బీటెక్) విద్యార్హతతో 24 పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని, వీటికి దరఖాస్తు చేసుకునేందుకు అభ్యర్థులకు 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు ఉండాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేతనం ఉంటుందని తెలిపారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలో 50 బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ పోస్ట్ ఖాళీగా ఉన్నాయని వీటికి 20 నుంచి 35 సంవత్సరాలు గల పురుషులు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా డిగ్రీ విద్యార్హత సరిపోతుందని, వేతనం 20 వేల 688 రూపాయలతో పాటు పి.ఎఫ్., ఈ.ఎస్.ఐ లభిస్తాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఖాళీగా ఉన్న మొత్తం 86 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో తెలిపారు.

## సర్వజ్ఞ లో ఉచిత దంత సంరక్షణ శిబిరం

ఖమ్మం విద్యా విభాగం జూలై 29, ప్రభాతవార్త:



ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలోని సర్వజ్ఞ ప్రాంగణంలో మంగళవారం ఉచిత దంత సంరక్షణ శిబిరం నిర్వహించారు. దంత వైద్య నిపుణులు ఈ శిబిరంలో విద్యార్థులు సిబ్బందికి ఉచిత దంత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం మమత దంత వైద్యశాల నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ బి.వెంగళరావు మాట్లాడుతూ.. దంతాల సంరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, నోటి పరిశుభ్రత ప్రాముఖ్యత,సాధారణంగా ఎదురయ్యే దంత సమస్యలపై విలువైన సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డైరెక్టర్లు ఆర్.వి. నాగేంద్ర కుమార్ , నీలిమ ప్రసంగిస్తూ దంత సంరక్షణ ఆవశ్యకతను వివరించారు. దంతాలను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవడం ద్వారా సంపూర్ణ శారీరక శ్రేయస్సును ఎలా పెంపొందించుకోవచ్చో తెలియజేశారు.

## ఆటో కార్మికులకు అన్యాయం చేస్తే సహించేది లేదు

**-ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**-మరుగుదొడ్ల మాటున పండ్ల అమ్మకాలా ..?**

**-ఆక్రమించినందుకు అధికారులు చోద్యం చూస్తుంటే..**

**-ఆక్రమణదారులు మరింత తప్పటడుగులు వేస్తున్నారు..**

**-సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలి**

**-ప్రజాసంఘాల నాయకులు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ఆటో కార్మికులకు అన్యాయం చేస్తే సహించేది లేదని, ఒకరి స్వార్థం కోసం అనేక కార్మికుల పొట్టకొట్టడం ఏ మాత్రం సమంజసం కాదని ప్రజాసంఘాల నాయకులు అన్నారు. మంగళవారం భద్రాచలం ఆటో జేఏసీ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ప్రాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులైన ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాధనపల్లి సతీష్, సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ నాయకుడు శివప్రశాంత్, మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్, మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిట్టి రాజారత్నంలు పాల్గొని మాట్లాడుతూ ... భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలను అనుకొని సులభ కాంప్లెక్స్ వద్ద ప్రజల యొక్క సౌకర్యం కొరకు వేలాదిమంది పాత మార్కెట్‌కు వస్తున్నటువంటి అందరి కోసం టాయిలెట్స్ నిర్మాణం చేపట్టడం అందరూ ఆహ్వానించదగిందని, అయినప్పటికీ ఆ సులభ కాంప్లెక్స్‌ను ఆనుకుని ఉన్నటువంటి సెప్టిక్ ట్యాంకును కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా ఆక్రమించి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, పటిష్ఠంగా ఇనుప వాటితో షెడ్డు నిర్మాణం చేపట్టడం చాలా దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. గౌతమి ఆటో డ్రైవర్స్, ఓనర్స్ అందరు కూడా అక్కడ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా ప్రయాణికులను, వారి వారి గమన స్థలాలకు చేర్చడం జరుగుతుందని, అడ్డాను తీసివేయాలనే కుట్రతో కొంతమంది ఫుట్పాత్ మీద సులభా కాంప్లెక్స్ మొత్తాన్ని చుట్టూ ఆక్రమించేసి ఆర్థికంగా బలపడినటువంటి వారే వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించారు. వీరికి భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో అండదండలతో, ఎమ్మెల్యే అండదండలతో మేం చేస్తున్నామని వారే స్వయంగా చెప్పడం చాలా దారుణం అని వాపోయారు. ఇప్పటికైనా భద్రాచలం పట్టణంలో ఫుట్పాత్రులపై ఆక్రమించి బిల్డింగులు షెడ్లు వేసుకున్న వారి పైన అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

**-మరుగుదొడ్ల మాటున పండ్ల అమ్మకాలా ..?**

మరుగుదొడ్ల పక్కన ఫుట్‌పాతును ఆక్రమించుకున్న వ్యాపారులు పండ్లను విక్రయిస్తూ, అధిక మొత్తంలో పండ్లను దిగుబడి చేసుకుని పక్కనే మరుగుదొడ్లలో నిల్వ ఉంచుతున్నారని, ప్రజల ప్రాణాలపై పట్టింపులేకుండా, ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. ఇవేమి తెలియక పండ్లను కొనుగోలు చేసిన అమాయక గిరిజనులు, ప్రజలు వాటిని తిని అనారోగ్యానికి పాలయ్యే అవకాశం ఉందని అన్నారు. ఆక్రమించుకున్నప్పుడు అధికారులు చోద్యం చూడడం వల్లనే ఇప్పుడు మరింత తప్పటడుగులు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించాలని, సెప్టిక్ ట్యాంకును ఆక్రమించిన వారిని వెంటనే ఆ షాపు తొలగించాలని అక్కడ ప్రజలందరికీ నిలువ ఉండేలా బస్టాండ్‌ని నిర్మించాలని విలేకరుల సమక్షంలో కోరారు. లేనిపక్షంలో జేఏసీ ఆటో వర్కర్స్ యూనియన్ తరపున దశలవారీగా ఉద్యమాలు చేపడతామని వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో కుమ్మరపల్లి శ్రీను, చల్ల సుధాకర్, రాము, రవి, ఎస్‌కే పాషా, పాల్గొన్నారు.